

మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 237 | కర్నూలు | శనివారం సెప్టెంబర్ 27 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం: సీఎం చంద్రబాబు



అమరావతి, సెప్టెంబరు 26 (శ్రీచక్ర) : లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ. 24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయం కూడా తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఇది ఉత్పత్తి దారులకు, వినియోగదారులకూ ఇలా అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. వస్తు రవాణా తూర్పు, కోస్తా తీరంలో ఉన్న ఏపీ ఓ కీలకమైన ప్రాంతమని వివరించారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టంలో రైలు, రోడ్డు, జల రవాణాతో పాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు కూడా పెద్ద ఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టంలో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

**ఆ జిల్లాల్లో బ్లాక్ సాయిల్..** 'భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ. 24 లక్షల కోట్లు. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి.. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగు, అయిదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలో మీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే, హైస్పీడ్ రైల్వే కారిడార్‌కు కూడా కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు..** 'హైదరాబాద్ – బెంగళూరు కారిడార్, హైదరాబాద్ – చెన్నై కారిడార్ నాలుగు లైన్లు రైల్వే లైన్లు కాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053కిలో మీటర్లు సముద్రతీర ప్రాంతం మనకు ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నులు కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులు మాత్రమే ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగి రెండో స్థానంలో ఉన్నాం. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఎయిర్ పోర్టుల్లో ఆరు ఆపరేషన్‌లో ఉన్నాయి... ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా ఆపరేషన్‌కు వస్తుంది.

## ఏపీ శాసనసభలో నాలా యాక్ట్ రద్దు బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం

అమరావతి, సెప్టెంబరు 26(శ్రీచక్ర) : నాలా యాక్ట్ రద్దు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఇవాళ(శుక్రవారం) చర్చించారు. నాలా యాక్ట్ రద్దు అవసరాన్ని రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఏపీలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకే నాలా యాక్ట్ రద్దు చేయాలని సూచించారు. భూమి అభివృద్ధికి ఇప్పటికే వివిధ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థల సంబంధిత చట్టాలతో నియంత్రణ సాధ్యమని చెప్పుకొచ్చారు మంత్రి అనగాని సత్యప్రసాద్. నాలా యాక్ట్ కారణంగా ఎవరైనా వ్యవసాయేతర భూమికి అనుమతి తెచ్చుకోవడం పెద్ద సమస్యగా మారిందని వివరించారు. నాలా యాక్ట్ వల్ల భూ యజమానులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇతర పనుల్లో నిమగ్నమై ఉండటంతో అనుమతులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోందని వెల్లడించారు మంత్రి అనగాని సత్యప్రసాద్. నాలా యాక్ట్ వల్ల బిల్డింగ్స్, ఇండస్ట్రీస్ నిర్మాణంలో జాప్యం జరుగుతోందని తెలిపారు. మొత్తంగా ఏపీ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు. నాలా యాక్ట్‌ను రద్దు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో కూడా ప్రకటించారని గుర్తుచేశారు.



## ఛైర్మన్‌కు అవమానం అంటూ వైసీపీ సభ్యుల ఆందోళన



అమరావతి, సెప్టెంబర్ 26(శ్రీచక్ర) : వైసీపీ ఎమ్మెల్సీల ఆందోళనతో శాసనమండలిలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజును అవమానపరుస్తున్నారంటూ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. వి వాంట్ జస్టిస్ అంటూ పోడియం ముందుకు వెళ్లి నిరసన తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణలు చెప్పాలని నినాదాలు చేశారు వైసీపీ సభ్యులు. ఈ సందర్భంగా విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... మండలి ఛైర్మన్‌ను తరచూ అగౌరవ పరుస్తున్నారని.. అసెంబ్లీ ప్రాంగణంలో క్యాంటీన్ భవనం ప్రారంభోత్సవంలో మండలి ఛైర్మన్ పేరు పెట్టలేదని మండిపడ్డారు.
ప్రారంభోత్సవానికి రావాలని మండలి ఛైర్మన్‌ను కనీసం పిలువలేదన్నారు. ఇక్కడ వ్యవస్థ ముఖ్యమని.. వ్యక్తులు ముఖ్యం కాదని పేర్కొన్నారు. తిరుపతిలో జరిగిన మహిళా సదస్సుకు కూడా మండలి ఛైర్మన్‌కు ఆహ్వానం లేదన్నారు. సభా నాయకుడైన సీఎం సభకు వచ్చి జరిగిన పరిణామాలపై సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు.

**చర్చపై మండలి ఛైర్మన్..** అయితే ఈ చర్చపై మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అభ్యంతరం తెలిపారు.

## సిక్కుల మనుగడపై వ్యాఖ్యలు..

### రాహుల్‌గాంధీకి హైకోర్టులో చుక్కెదురు

అలహాబాద్: (శ్రీచక్ర) ఇండియాలో సిక్కుల మతస్వేచ్ఛపై గతేడాది అమెరికా (యూ)లో చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కి అలహాబాద్ హైకోర్టు లో చుక్కెదురైంది. ఇదే అంశంపై వారణాసిలోని ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ రాహుల్ వేసిన రివిజన్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం నాడు తోసిపుచ్చింది. దీంతో ప్రత్యేక కోర్టు విచారణను రాహుల్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. రాహుల్ గాంధీ 2024లో అమెరికాలో పర్యటించినప్పుడు చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు ఇది. భారతదేశంలో సిక్కులు స్వేచ్ఛగా తమ విశ్వాసాలను పాటించలేకున్నారని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సంచలనమయ్యాయి. వాషింగ్టన్ డీసీ శివార్లలోని హెండన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో భారతీయ అమెరికన్లను ఉద్దేశించి మాట్లాడారు. 'సిక్కులు తలపాగాలు ధరించవచ్చా, కడియాలు ధరించవచ్చా, వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా? అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయి' అని రాహుల్ వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపట్టింది. రాహుల్‌పై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించాలని కోరుతూ వారణాసికి చెందిన నాగేశ్వర్ మిశ్రా అనే వ్యక్తి కోర్టుకు వెళ్లారు. ఈ ప్రసంగం అమెరికాలో చేసినందున ఇది తమ పరిధిలోకి రాదని పేర్కొంటూ ఈ పిటిషన్‌ను 2024 నవంబర్‌లో అడిషనల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ తోసిపుచ్చారు. అయితే కోర్ట్ ఆఫ్ స్పెషల్ జడ్జి (ఎంపీ/ఎమ్మెల్యే) ఈ ఏడాది జూలై 21న మిశ్రా రివిజన్ పిటిషన్‌ను స్వీకరించి, విచారణకు ఏసీజేఎంను ఆదేశించింది. ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. ప్రత్యేక కోర్టు చర్య తప్పని, చట్టవిరుద్ధమని, కోర్టు పరిధిలోకి రాదని రాహుల్ తన రివిజన్ పిటిషన్‌లో పేర్కొన్నారు.



# మెగా ఇండస్ట్రియల్ పార్కులు అభివృద్ధి చేస్తున్నాం : రాష్ట్ర మంత్రి టి.జి భరత్



అమరావతి, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): రాష్ట్రంలో మెగా ఇండస్ట్రియల్ పార్కులను కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. శుక్రవారం శాసనమండలిలో ఆయన సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు. నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం నోడ్, కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు నోడ్, కడప జిల్లాలోని కొప్పర్తి నోడ్, అనకాపల్లి జిల్లాలోని బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్ పార్క్ 2,088 ఎకరాలు, చెన్నై బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ క్రింద కృష్ణపట్నం నోడ్ 2,066 ఎకరాలు, హైదరాబాద్ బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్లులో 2,621 ఎకరాలు, వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కింద కడప జిల్లాలోని కొప్పర్తి కారిడార్ 2,136 ఎకరాల్లో పారిశ్రామిక ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నామని వివరాలు తెలిపారు. ఇవే కాకుండా ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ కింద అభివృద్ధి చేసేందుకు 5 ప్రపోజల్స్ వచ్చాయన్నారు. వెయ్యి ఎకరాల లోపు ఉన్న వాటికోసం 14 అప్లికేషన్స్ వచ్చాయన్నారు. తమ ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు ఆకర్షించేందుకు మంచి పాలసీలు రూపొందించి గైడ్ లైన్స్ విడుదల చేయడం జరిగిందన్నారు. సభ్యులకు పాలసీ కాపీలు షేర్ చేస్తామన్నారు. గైడ్ లైన్స్‌ను బట్టే పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇక ప్రజాప్రతినిధులను ఉద్యోగాల కోసం యువత సంప్రదిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల్లో స్థానికులకు ఉద్యోగాలు కల్పించేందుకు తాము చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే కంపెనీలు కొన్ని ఉద్యోగాలకు అనుభవం ఉన్న వారిని ఇతర ప్రాంతాలను నుండి ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న యువతకు నైపుణ్యాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ ప్రభుత్వం ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త అనే నినాదంతో ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్కు ఏర్పాటుచేస్తున్నామన్నారు. పరిశ్రమలకు భూకేటాయింపులకు సంబంధించి సభ్యులకు ఏదైనా సందేహాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటామని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## మళ్లీ భారీ వర్షాలు.. పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ




విశాఖపట్నం, సెప్టెంబర్ 26(శ్రీచక్ర) : వాయవ్య, మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ కేంద్రం ఇవాళ (శుక్రవారం) వెల్లడించింది. ఇది పశ్చిమ దిశగా కదులుతూ బలపడి మరికొన్ని గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. అనంతరం పశ్చిమ దిశగా కదులుతూ శనివారానికి దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర మధ్య తీరాన్ని తాకే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో రాగల ఐదు రోజులపాటు ఏపీలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వివరించింది. అయితే రానున్న 24 గంటలలో మాత్రం కోస్తా జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఇక ఈరోజు.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి, ఏలూరు, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది వాతావరణ శాఖ. అలాగే కాకినాడ, పశ్చిమగోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. శనివారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం, అల్లూరి, ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు తెలిపింది. అయితే కోస్తా తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు గరిష్టంగా 60 కిలోమీటర్లు వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. చేపల వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించింది. కృష్ణపట్నం మినహా కోస్తా తీరం నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు వాతా??వరణ కేంద్రం వెల్లడించింది.

# సంపాదకీయం

## ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్‌ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది.హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?ఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది.ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రైమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు.ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం.ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం.

## స్మార్ట్ కార్డ్ల పంపిణీలో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు...... ఎమ్మార్వో





పెద్దకడబూరు, సెప్టెంబర్ 26, ( శ్రీ చక్ర ): స్మార్ట్ కార్డుల పంపిణీలో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ గీత ప్రియదర్శిని అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు తహశీల్దార్ కార్యాలయం నందు సచివాలయ సిబ్బందికి, రేషన్ డీలర్లకు స్మార్ట్ కార్డుల పంపిణీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ గీత ప్రియదర్శిని మాట్లాడుతూ మండలానికి దాదాపు 18 వేలకు పైగా స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన కార్డుదారులందరూ సచివాలయ సిబ్బంది ద్వారా నేటి నుండి స్మార్ట్ కార్డులను పొందాలన్నారు. సచివాలయ సిబ్బంది, రేషన్ డీలర్లు లబ్ధిదారుల నుండి ఎలాంటి రుసుము వసూలు చేయొద్దని, ఉచితంగా స్మార్ట్ కార్డులను పంపిణీ చేయాలన్నారు. ఎవరైనా కార్డుదారుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయం వద్ద సచివాలయం ఉద్యోగుల నిరసన

### సమస్యలు పరిష్కారం అయ్యేవరకూ పోరాటం ఆగదు







రామచంద్రపురం, సెప్టెంబర్ 26( శ్రీచక్ర)రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రామచంద్రపురం వార్డు సచివాలయం ఉద్యోగులు మధ్యహ్నం భోజన విరామ సమయంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈమేరకు శుక్రవారం జూనియర్ అసిస్టెంట్ పే స్కెల్ అమలుసేయాలని, 6 సంవత్సరాలనుండి రావాల్సిన ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, మాతృ శాఖలలోకి సచివాలయం ఉద్యోగులను విలీనం చేయాలని పేర్కొన్నారు.సీనియార్టీ లిస్టులు తయారు చేసి పదోన్నతులు ఇవ్వాలని, సెలవు దినాలలో ప్రభుత్వం డ్యూడీలు చేయించే పద్ధతిని విడనాడాలని, ముఖ్యంగా వాలంటీర్లు నిర్వహించే విధులను కూడా ఉన్నతి చదువులు కలిగిన వార్డు సెక్రటరీ లతో చేయిస్తూ మా వ్యక్తిత్వాన్ని కించపరిచే పద్ధతి మానుకుని క్లస్టర్ మ్యాపింగ్ విధానాలను రద్దుచేయాలనీ కోరుతూ నినాదాలు చేశారు. పట్టణం లోని 12 సచివాలయ ఉద్యోగులు పెద్ద ఎత్తున ఈనిరసన తెలియ చేసారు.నేడుజాతీయ నాయకులకు వినతిపత్రాలు .రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రామచంద్రపురం పట్టణంలో శనివారం స్వాతంత్ర సమరయోధుడు స్వర్గీయ గాంధీ మహాత్ముడు, రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం నిర్వహిస్తామని, సామజిక పెన్షన్ ల పంపిణీ నిలుపుదల చేస్తున్న కొందరి వదంతి ప్రకటనలు నమ్మవద్దని తెలియచేసారు. ప్రభుత్వం విధులు నిర్వహిస్తూనే మా డిమాండ్ల అమలుకు వివిధ రూపల్లో మాపోరాటాలు కొనసాగుతాయని ఈసందర్భంగా తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ, చైర్మన్ విత్తనాల హరి కృష్ణ, వైస్ చైర్మన్ లు పడుపులేటి వీర లక్ష్మి, పి. రమారెడ్డి, కన్వీనర్ రుద్రాక్షుల దుర్గా ప్రసాద్, కో - కన్వీనర్ చోళ్లంగి సత్యనారాయణ,గంగరాజు,మహేశ్వరి, విక్రమ్, నాగూర్, నూరిబాబు, నాగేశ్వరావు, సత్యవాణి, ఇల్ల రామకృష్ణ,రాంబాబు, తేజ, జాన్ మాత్యు, చంద్రరావు సచివాలయం ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గున్నారు.

## జిల్లాలో 533 మెడికల్ శిబిరాలు ఏర్పాటు







రామచంద్రపురం, సెప్టెంబర్ 26(శ్రీచక్ర)అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో 533 మెడికల్ శిబిరాలు ఏర్పాటు చేసి ఉచిత మందులతో పాటు వివిధ రకాల పరీక్షలు చేయడం జరుగుతోందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బి.వి.వి సత్యనారాయణ పేర్కొన్నారు.రామచంద్రపురం మండలంలో చోడవరం గ్రామంలలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రాన్ని ఆయన పర్యవేక్షించినారు.జిల్లాలో 533 మెడికల్ క్యాంపులు ఈ కార్యక్రమంలో అక్టోబర్ రెండో తారీకు వరకు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 386 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలియజేశారు.కుటుంబంలోని స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం అంతా శక్తివంతముగా ఉండి అభివృద్ధి చెందుతుందని తద్వారా గ్రామం అభివృద్ధి పదంలో నిలుస్తుందని తెలిపారు. స్త్రీ పుట్టుక నుండి వ్యాధులు రాకుండా టీకాలు ఇవ్వడం, కౌమార బాల బాలికలకు వ్యాక్సిన్ చేసి, హెచ్ బి పరీక్షలు నిర్వహిస్తామని, అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులకు కళ్ళే పరీక్షలు నిర్వహిస్తామని, హైపర్ టెన్షన్, డయాబెటిస్, హెచ్ బి, టిబి పరీక్షలు, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ పంపిస్తున్నామని తెలిపారు. నూతనంగా గుర్తించిన గర్భిణీ స్త్రీలకు పరీక్షల నిర్వహించి ఎం సి పి కార్డులు అందిస్తున్నామని తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని , క్యాన్సర్ వ్యాధి వలన ఒక్కరు కూడా మరణించకూడదని అనుమానంగా ఉన్నవారు ప్రతి ఒక్కరు పరీక్ష చేయించుకొనటం వలన వ్యాధిని త్వరగా గుర్తించి చికిత్స అందించదవడం వలన మరణములు సంభవించవని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఆయుష్మాన్ వందన కార్డు, అభ ఐడి నమోదు చేస్తున్నామని,ఈరోజు క్యాంపులో అనుమానిత ఓరల్ క్యాన్సర్ 4 అనుమానిత రొమ్ము క్యాన్సర్ 2 కేసులను, అనుమానిత గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ 3 గుర్తించి కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేసినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి లక్ష్మి ప్రసన్న, జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సునీల్, డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు , గ్రామ సర్పంచ్ నేదురి సంతోషమ్మ , గ్రామ ఎంపీటీసీ సభ్యులు, సాదే సుభద్రమ్మ కూటమి నాయకులు , కొత్తపల్లి శ్రీను , బిక్కిన శివ జానకి రామయ్య, చింతపల్లి త్రిమూర్తులు, పే య్యల భాను ప్రకాష్, బిక్కిన జగన్నాథం, రెడ్డి సత్యనారాయణ, మోర్త చిన్న బాబు , కుక్కల సత్యనారాయణ ,కుక్కల రామకృష్ణ, సూపర్వైజర్లు డి వైకుంఠ రావు, జి రత్నం, సెక్రటరీ త్రీనాథ్ ,సిహెచ్ వోలు సౌభాగ్యశ్రీ, పావని, లక్ష్మి సాయి, ఆమని, శ్రీరామ్, దివ్య ఏఎన్ఎం లు మాణిక్యాంబ, రామలక్ష్మి, దేవి, సూర్యకుమారి, శాంతి, మరియు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి అలంకరణలో శ్రీ మంచాలమ్మ



మంత్రాలయం, సెప్టెంబర్ 25,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో గ్రామ దేవత శ్రీ మంచాలమ్మ ధనలక్ష్మి అలంకరణలోభక్తులకు దర్శనం ఇచ్చారు. దేవీ శరన్నవరాత్రుల సందర్భం గా శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు ఆధ్వర్యంలో, శ్రీ మంచాలమ్మకు విశేష అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారిని రూ. 500,100,50, 20,10 రూపాయ ల నోట్లతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా ధనలక్ష్మి అలంకరణలో ఉన్న శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## కెసి కెనాల్ లో కొట్టుకుపోయి ఇద్దరు విద్యార్థులు గల్లంతు

**ఒక విద్యార్థి మరణించగా, మరో విద్యార్థి కోసం గాలింపు మరణించిన విద్యార్థి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): 25 వతేదీ సాయంత్రం, కర్నూలులోని దేవనగర్‌లోని కెసి కెనాల్ వద్ద హృదయ విదారక విషాదం సంభవించింది. కర్నూలులోని ౦ంఖలోని అఖీఖీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు దసరా సెలవుల్లో ఈత కొట్టడానికి కేసి కెనాల్ కు వెళ్లి, దురదృష్టవశాత్తూ, వారు నీటి ప్రవాహం ఉధృతం కావడం వల్ల కొట్టుకు పోయారు. వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించగా ఒక విద్యార్థి మాస్టర్ అశోక్ మృతదేహాన్ని గుర్తించారు. పోస్ట్‌మార్టం కూడా పూర్తయింది.. ఈఎఖీ కూడా జారీ చేయబడింది. అతనికి ఇద్దరు అక్కలు మరియు ఒక అన్నయ్య ఉన్నారు. మరొక అబ్బాయి మాస్టర్ ప్రశాంత్ ఇంకా కనిపించడం లేదు.. అతని మృతదేహం కోసం వెదుకుతున్నారు..అబ్బాయి తల్లిదండ్రులు ప్రశాంత్ కోసం ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇద్దరు పిల్లలు రోజువారీ కూలీ కార్మికుల కుటుంబాలకు చెందినవారు, వారు ఇప్పటికే క్లిష్ట పరిస్థితులలో నివసిస్తున్నారు. ఈ సంఘటనతో రెండు కుటుంబాలు భరించలేని బాధ, దుఃఖం తో ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మరణించిన విద్యార్థి అశోక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు..గల్లంతయిన విద్యార్థి ప్రశాంత్ కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరారు..ఈ సంఘటన చాలా దురదృష్టకరం అని కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు..ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కలెక్టర్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## న్యాయవాద వృత్తి ప్రత్యేకమైనది.ప్రొఫెసర్ రామారావు

రామచంద్రపురం, సెప్టెంబర్ 26( శ్రీచక్ర)ఆవిష్కరణ సృష్టి కర్తల హక్కులను రక్షించడం ద్వారా సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను మేదోసంపతి ప్రోత్సహిస్తుందని యుఎన్‌ఓ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రామారావు అన్నారు . ఈమేరకు శుక్రవారం రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉండవల్లి గోపాలరావు అధ్యక్షతన బార్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన మేధోసంపత్తి మరియు రాజ్యాంగం అనే అంశంపై ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయవాద వృత్తి ఒక ప్రత్యేకమైనదని సమాజాన్ని ఒక నిర్మాణాత్మక దిశలో నిర్మించే ఇంజనీరు అని అన్నారు. సాధారణ న్యాయవాద వృత్తి నుండి అంతర్జాతీయ న్యాయస్థానం వరకు కూడా న్యాయవాదుల సేవలు కొనియాడదగినవి అని అన్నారు. వాణిజ్య రహస్యాలు వ్యాపారానికి పోటీ తత్వాన్ని ఇచ్చే గోపి సమాచారం కూడా ఈ మేధో సంపత్తి అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బొడ్డు వరాహ నరసింహమూర్తి,, ట్రెజరర్ చింతపల్లి శ్రీనివాసు, ఏజిపి లకాని పద్మ కమల కుమారి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పిల్లి మురళీ మోహన వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు ఆర్ ఆర్ కె పి. జానకి, డిపి శాస్త్రి, వై దుర్గాప్రసాద్, కాకినాడ శ్రీనివాసు, మల్లి హరినాథ్ రెడ్డి,కొండేపూడి భరత్ కుమార్,నేలపాటి వీరభద్రరావు బండి శ్రీనివాసు , సాలగ్రామ శ్రీనివాస సుబ్రహ్మణ్యం, మహిళా న్యాయవాదులు రాజకుమారి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై ఉదాసీన వైఖరిని వీడండి

**వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయండి**

**ఎల్ఆర్ఎస్ పథకం క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించండి**

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): నగరంలో అక్రమ నిర్మాణాలపై ఉదాసీన వైఖరిని వీడాలని, వెంటనే నోటీసులు జారీ చేసి చార్జిషీట్ దాఖలు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, సిబ్బందితో కలిసి ఓపెన్ ఫోరం కార్యక్రమం నిర్వహించారు. పలువురు అర్జీదారులు తమ సమస్యలను చెప్పగా, జాప్యానికి కారణాలను అడిగి, చట్టపరిధిలో వెంటనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి సచివాలయ పరిధిలో సంబంధిత ప్లానింగ్ కార్యదర్శి, ఇతర కార్యదర్శుల సహాయం తీసుకుని అక్రమ నిర్మాణాలు గుర్తించాలని అన్నారు. అప్రూవల్ ఉందా? ప్లాన్ విరుద్ధంగా ఏమైనా నిర్మాణాలు చేస్తున్నారా? చెక్‌లిస్ట్ ప్రకారం పత్రాలు ఉన్నాయా? అనే అంశాలను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అందుకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలకు వెంటనే నోటీసులు జారీ చేసి, చార్జిషీట్ దాఖలు చేయాలని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) పథకంపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్, డీసీసీ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, సిబ్బంది అనంత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలి:జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆలూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, రోగుల ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలు అందుతున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు ఏ విధంగా ట్రీట్మెంట్ అందిస్తున్నారు. పౌష్టికాహారం పిల్లవాడికి బాగా పెట్టాలని కలెక్టర్ పిల్లవాడి తల్లికి సూచించారు.. పౌష్టికాహారం బాగా పెట్టడం వల్ల పిల్లలో ఎదుగుదల బాగుంటుందన్నారు.. అదే విధంగా ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లవాడిని బాగా చదివించే విధంగా చూసుకోవాలన్నారు. మెడిసిన్ సరైన సమయానికి ఇస్తున్నారా?? వైద్యులు బాగానే స్పందిస్తున్నారా?? ఏమైనా సమస్యలు ఉన్నాయా?? అని కలెక్టర్ పేషెంట్ లను అడిగి తెలుసుకున్నారు...ప్రజలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అలాగే విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించకూడదని, సమయానికి విధులకు హాజరై నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ వైద్యులకు,ఇతర సిబ్బందిని ఆదేశించారు. ప్రసవ విభాగాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ఏ విధమైన డెలివరీ అయ్యారు అని కలెక్టర్ పేషెంట్ ను అడిగి తెలుసుకున్నారు.. పుట్టిన పిల్లలను బాగా చూసుకోవాలని, సరైన సమయానికి భోజనం అందించాలన్నారు.. రానున్న రోజుల్లో బాగా చదువు చెప్పించాలని, వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా చేయాలని కలెక్టర్ వారికి సూచించారు. ఆసుపత్రి వారు భోజనం అందజేశారా ?? భోజనం ఏ విధంగా ఉంది?? అని కలెక్టర్ బాలింతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డి సి హెచ్ ఎస్ జఫ్రుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు రాష్ట్రం విడిచి తరలిపోయేలా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించింది.. మంత్రి టీ.జి భరత్ ..

**20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీకి వాలంటీర్స్ జాబ్‌లే గుర్తొస్తాయి ..**

**శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై చర్చలో మాట్లాడిన మంత్రి టీ.జి**

20 లక్షల ఉద్యోగాలంటే వైసీపీ నేతలు వాలంటీర్ ఉద్యోగాలే అనుకుంటారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. శాసనమండలిలో సూపర్ సిక్స్ పథకాలపై జరిగిన షార్ట్ డిస్కషన్‌లో మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతోనే తాము పనిచేస్తున్నామన్నారు. ఇటీవల నిర్వహించిన డీఎస్సీ ద్వారా 16 వేల మంది ఉద్యోగాలు పొందారన్నారు. సచివాలయం సమీపంలో నిర్వహించిన వేడుకకు డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు హాజరై ఎంతో సంతోషం వ్యక్తం చేశారని ఆయన చెప్పారు. మాటిచ్చిన విధంగా తప్పకుండా 20 లక్షల ఉద్యోగాలు కల్పించితీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు. ఇప్పటికే పది లక్షల కోట్ల పెట్టుబడులకు క్యాబినెట్ క్లియరెన్స్ ఇచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన 13 లక్షల కోట్ల ఎంఓయూల్లో ఏపీ గ్రౌండ్ అవ్వలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇండస్ట్రీస్‌ను తరిమేశారని ఆయన వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేరుగాంచిన అమరరాజ కంపెనీకి ఎన్నో ఇబ్బందులు పెట్టారన్నారు.

# దేవరగట్టు బన్ని ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్









కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): దేవరగట్టు బన్ని ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరిగేలా గ్రామస్థులు సహకరించాలని, ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లన్నీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం దేవరగట్టు గ్రామంలో బన్ని ఉత్సవాల సందర్భంగా నిర్వహణ ఏర్పాట్లపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి అధికారులు, గ్రామ పెద్దలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేవరగట్టు బన్నీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రెండు లక్షల మందికి పైగా జనం వచ్చే అవకాశం ఉన్నందున మౌలిక వసతుల ఏర్పాటు అత్యంత కీలకం అని పేర్కొన్నారు. ఆయా ప్రభుత్వ శాఖలు అవసరమైన ఏర్పాట్లన్నీ ఉత్సవాలకు రెండు రోజులు ముందే పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై గుంతలు (పాట్‌హోల్స్) లేకుండా మరమ్మతులు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గత సంవత్సరం కంటే అత్యధికంగా లైటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరంగా ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా సమయంలో ఏవైనా ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తుల ఆరోగ్య భద్రత దృష్ట్యా, సమీపంలోనే మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేయాలని, కాలిన గాయాలు, పాముకాటు తో పాటు అవసరమైన మందులు,మందులు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల కోసం సకాలంలో స్పందించే విధంగా అంబులెన్స్‌లు సిగ్నల్ పాయింట్ల వద్ద మోహరించాలని సూచించారు. 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని, హోళగుంద పీహెచ్ సీ లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు..ఫిజియో థెరపిస్ట్ ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు..తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్య చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. సాంప్రదాయాలను గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఆనందభరితమైన వాతావరణంలో పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. బన్నీ ఉత్సవాలు సాంప్రదాయబద్ధంగా, పండుగ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గ్రామ ప్రజలకు సూచించారు. గతంలో బన్నీ ఉత్సవాల సమయంలో చెట్టు పైన అధిక సంఖ్యలో భక్తులు ఎక్కడంతో ప్రమాదవశాత్తుగా నలుగురు మరణించారని, ఈ సారి ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఎస్పీ అధికారులకు సూచించారు..వంద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, అలాగే పటిష్టమైన బందోబస్తును కూడా ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. కమ్యూనికేషన్ బాగా ఉండేందుకు, నెట్వర్క్ సమస్యలు తలెత్తకుండా తాత్కాలిక మొబైల్ టవర్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ షాక్ వంటి ఘటనలు జరుగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మద్యం వినియోగాన్ని కట్టడి చేయడంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.. సాంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఎస్పీ గ్రామస్తులను కోరారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ దసరా పండుగ రోజు రాత్రి బన్నీ ఉత్సవాలు జరుగుతాయని, ఇందులో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొంటారని ఉత్సవాలు జరిగే తీరును గురించి వివరించారు. సమావేశంలో పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, పత్తికొండ డి.ఎస్.పి వెంకట్రామయ్య, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ కుమార్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , డిపిఓ భాస్కర్, డి ఏం హెచ్ ఓ శాంతికళ,ఆలూరు – హోలగుంద తహసీల్దారులు, ఎంపి డిఓ లు, ఫారెస్ట్ , ట్రాన్స్కో , పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎక్సైజ్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా జీఎస్టీ పన్నుల తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలి:జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి



కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా జీఎస్టీ పన్నుల తగ్గింపు పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆలూరు మండల కేంద్ర పరిధిలోని గ్రామ సచివాలయం - 2 ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సచివాలయాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సిబ్బందిని ఆరా తీశారు. త్రాగునీరు, శానిటేషన్, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం, సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సేవలను సకాలంలో అందించాలని సిబ్బందిని ఆదేశించారు.గ్రామ ప్రజలకు జిఎస్టి (జిఎస్టీ) పన్నుల తగ్గింపులపై పూర్తిగా అవగాహన కల్పించాలని సచివాయల సిబ్బందికి సూచించారు. ఈ ప్రాంతాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతుంటాయని, వాటిని కఅరికట్టేందుకు కృషి చేయాలని సూచించారు. ఆడపిల్లలకు విద్య పైన అవగాహన కల్పించి, చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు..బాలింతలు, గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఏఎన్ఎం లకు సూచించారు. తాగునీటి పరీక్షలు చేసి శుద్ధమైన నీటిని అందించాలని, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పోషకాహారాన్నిపదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ను ఆదేశించారు. ఎక్కువగా ఈ ప్రాంతాల్లో వలసలకు వెళుతూ, విద్యార్థులను కూడా తీసుకెళ్తున్నారని పత్రికల్లో చూస్తున్నామని, అలా తీసుకెళ్లకుండా వారిని బడిలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీవో భరత్ నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మా ఇష్ట దైవం చిరంజీవి జోలికొస్తే ఖబర్దార్ బాలకృష్ణ, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్,

ఎమ్మిగనూరు, సెప్టెంబర్, 26 (శ్రీ చక్ర):–ఎమ్మిగనూరు పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో తాలుక మెగాపవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ సమితి అధ్యక్షులు సీనియర్ జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు పత్రిక ముఖంగా మాట్లాడుతూ నిన్న అసెంబ్లీ లో మా ఇష్ట దైవం పద్మ విభూషణ్, డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి ని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఇక్కడ తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగిందని వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి ఎప్పుడూ వాటిపై స్పందించలేదని అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించామని బాలకృష్ణ కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలిచి ఆ కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూగా కృషి చేసింది మెగా ఫ్యామిలీ కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార అందలం తలకెక్కించుకున్న బాలకృష్ణ నేడు చట్టసభల్లో సైతం మా చిరంజీవి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు భరితెగించారని తెలిపారు. ఈయన మాటలు మా దైవం చిరంజీవి ని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్థమవుతోందని మా మెగాపవర్ కుటుంబం అండగా నిలవకపోయుంటే ఈ రోజు మీరు, మీ కుటుంబ సభ్యుల పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని మా ఫ్యాన్స్, జనసైనికులు మీకు హితవు పలుకుతున్నామని పేర్కొన్నారు. మరోమారు బాలకృష్ణ మా చిరంజీవిని ఇటువంటి అసంబద్ధమైన మాటలు మాట్లాడితే మెగాపవర్ స్టార్ ఫ్యామిలీ ఫ్యాన్స్ అభిమానులం, జనసైనికుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించారు. ప్రధానంగా మెగాస్టార్ అభిమానులుగా మేము బాలకృష్ణ వైఖరిని, మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.కావున వెంటనే బాలకృష్ణ మా ఇష్ట దైవం అయినటువంటి చిరంజీవి కి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల బాలకృష్ణ ప్రజాక్షేత్రంలో తీవ్ర నిరసన జ్వాలలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మెగాపవర్ స్టార్ అభిమానులు,జనసైనికులు, అభిమానులు, పాల్గొన్నారు.




# అత్యవసర సేవలకు డయల్ 112 కు కాల్ చేయండి:జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): ప్రజలు , బాధితులు అత్యవసర పరిస్థితులలో , ఆపద సమయాల్లో ఎమైనా సమస్యలు , అసాంఘిక కార్యకలపాలు ఎదైనా మీ దృష్టికి వచ్చినా వెంటనే డయల్ 112 కి కాల్ చేసి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. గొడవలు, తగాదాలు, కుటుంబ సమస్యలు , అనుమానాస్పద వ్యక్తుల కదలికల వివరాలు ఎదైనా మీ దృష్టికి వచ్చినా కూడా వెంటనే డయల్ 112 కి జిల్లా ప్రజలు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. డయల్ 112 కు కాల్ చేసినా వెంటనే స్పందించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ వారు కేవలం 15 నిమిషాల వ్యవధిలో ఘటనా స్థలానికి చేరుకొని సమస్యను తెలుసుకుని, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డయల్ 112 హెల్ప్ లైన్ నెంబర్ 24ఛీ7 కమాండ్ కంట్రోల్ కు అనుసంధానమై అందుబాటులో ఉంటుందన్నారు. క్షేత్ర స్థాయిలో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్స్, రక్షక్, పోలీస్ సిబ్బందికి క్షణాల్లో సమాచారం వెళుతుందన్నారు. జిల్లాలోని ప్రజలు గతంలో పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ గా ఉన్న డయల్ 100 నంబర్ కు బదులు హెల్ప్ లైన్ నెంబర్ డయల్ 112 నంబర్ గా ప్రభుత్వం మార్చడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి డయల్ 112 హెల్ప్ లైన్ నెంబర్ సద్వినియోగం చేసుకుని శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు సామాజిక బాధ్యతను నిర్వర్తించి పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలోని గ్రామాలు, పట్టణ శివార్లలో వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోవడం , దసరా సెలవుల నేపథ్యంలో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరిగే అవకాశం ఉందని , తల్లిదండ్రులు తమ పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో గమనించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని, నది తీరా ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా ఎదైనా సమస్యలుంటే వెంటనే డయల్ 112 కి సమాచారం అందించాలని విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నంద్యాలను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, సెప్టెంబర్ 26:(శ్రీచక్ర) – ×నంద్యాలను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో సంపూర్ణ అవగాహన పెంపొం దించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ?ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాకు చేరుకున్న సమగ్ర ఆరోగ్య ప్రచార రథాన్ని ఆమె ప్రారంభించారు.×ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారానే అన్ని రకాల ఆరోగ్య సమస్యలలో 50 శాతం మేర పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎయిడ్స్‌తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ప్రజలు తేలికగా ఎదుర్కొనగలిగే విధంగా వైద్య సిబ్బంది నిరంతరం కృషి చేయాలని సూచించారు. సమయానికి సరైన మందులు వాడితే వ్యాధులను పూర్తిగా నియంత్రణలో ఉంచవచ్చని, ముఖ్యంగా హెచ్ఐవి మరియు ఎయిడ్స్ విషయంలో ప్రజల్లో సరైన అవగాహన చాలా అవసరమని కలెక్టర్ వివరించారు.×సమగ్ర ప్రచార రథంలో అమర్చిన ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా హెచ్ఐవి ఎ ఎయిడ్స్, మత్తు పదార్థాలు (డ్రగ్స్), సుఖవ్యాధులు, పునరుత్పత్తి భాగాల వ్యాధులు, చికిత్స విధానాలు, హెచ్ఐవి



పరీక్షలు, ఏఆర్టి మందులు, రక్తదానం వంటి అంశాలపై ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ రథం ప్రతి గ్రామం, పట్టణంలోని రద్దీ ప్రదేశాలు, హైరిస్క్ ప్రాంతాలకు చేరి విస్తృతంగా ప్రచారం చేస్తుందని పేర్కొన్నారు.×జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ ఎ క్షయ వ్యాధి అధికారి డాక్టర్ శారదా బాయి మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సమితి మార్గదర్శకత్వంలో ఏపీ సాక్స్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలు, గ్రామీణ ప్రాం తాల్లో ప్రత్యేక దృష్టితో 15 రోజులపాటు ఈ ప్రచార రథం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిం చనున్నట్లు వెల్లడించా రు.×ఈ కార్యక్రమంలో డిఎంపె ూచ్వో డాక్టర్ వెంకటరమణ, వైద్య అధికారులు డా. కాంతారావు నాయక్, డా. అవినాష్ రెడ్డి, డా. తేజస్విని, డా. నౌషీన్, ఏపీ సాక్స్ ప్రోగ్రామ్ గణాంక అధికారి దేవిశంకర్ గౌడ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాతా నిమిషాంబదేవి శ్రీఅన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం



హైదరాబాద్, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర): శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ లలో భాగంగా శుక్రవారం బోడుప్పల్ లో ఐదవ రోజు శ్రీమాతా నిమిషాం బ దేవి అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన దేవతగా, సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అమ్మగా, అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నం సర్వజీవాధానం. అటువంటి అన్నాన్ని ప్రసాదించేది అన్నపూర్ణ. నిత్యాన్న దానేశ్వరిగా, నిటాలాక్ష ప్రాణేశ్వరిగా, అన్నపూర్ణాదేవి తన బిడ్డలమైన మనకే కాక సకలజీవరాసులన్నిటికీ, ఆహారాన్ని ప్రసాదిస్తుంది. తద్వారా ఈ జీవకోటి నశించిపోకుండా కాపాడుతుంది, జీవకోటికి ఆహారాన్నందించే అన్నపూర్ణా దేవి స్వరూపిణిగా ధ్యానిస్తే ధనధాన్యవృద్ధిని, స్మరిస్తే ఐశ్వర్య సిద్ధిని కల్పించే తల్లిగా దర్శన భాగ్యం కల్పిస్తున్నారు అమ్మవారిని దర్శించుకోవడం వలన ఆహార ప్రాప్యత, సంతాన సుఖ సౌభాగ్యం, మానసిక శాంతి, సకల వైభోగాలు, అభివృద్ధి, విజ్ఞానం, ఆర్థిక సౌభాగ్యాలు దక్కుతాయని భక్తుల నమ్మకం – అమ్మ దయ ఉంటే అన్నీఉన్నట్లే.

# శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనం





కాజులూరు, సెప్టెంబర్ 26( శ్రీచక్ర)శరన్నవరాత్రుల్లో భాగంగాఐదో రోజున శుక్రవారం శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దుర్గా అమ్మవారు. భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కాజులూరు మండల పరిధిలో కోలంక, కుయ్యేరు, గొల్లపాలెం, కాజులూరు, ఉప్పుమిల్లి,శీల, జగన్నాథగిరి, పెనుమల్ల ,దుగ్గుదుర్రు, తదితర గ్రామాల్లో ఆయాచోట్ల భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు ముఖ్యంగా శరన్నవరాత్రుల సందర్భంగా పురుషులతోపాటు మహిళలు కూడా బాగానే మాలు ధరించి భక్తిశ్రద్ధలతో ఈ శరన్నవరాత్రులు అమ్మవారిని ప్రతినిత్యం వేగము జావనే దర్శనం చేసుకుంటూ అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు. కోలంక గ్రామంలో సొసైటీ అధ్యక్షులు బండ వెంకట నరసింహనాయుడు, జనసేన మండల అధ్యక్షులు బండ వెంకన్న, శీల గ్రామంలో మండల జనసేన యువత అధ్యక్షులు కోనపరెడ్డి శివకృష్ణ, కుయ్యరు గ్రామంలో రాంబాబు దంపతులు, శరన్నవరాత్రులు మొదటి రోజు నుండి నేటి వరకు ప్రతిరోజు అమ్మవారి కార్యక్రమంలో పాల్గొనే పూజలు చేసుకుంటున్నారు. అలాగే మండల పరిధిలో చోట్ల అమ్మవారు శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి

# ప్రకృతి వ్యవసాయంలో ఆధునిక శాస్త్రీయతపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

నంద్యాల, సెప్టెంబర్ 26:జిల్లా కలెక్టర్ గారి ఉత్తర్వుల మేరకు, నంద్యాల డివిజన్ ఏ.డి.ఏ ఇంచార్జి జయప్రకాశ్ రెడ్డి మరియు ప్రకృతి వ్యవసాయ అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ అబ్దుల్ సలామ్ గారి ఆధ్వర్యంలో నంద్యాల డివిజన్‌లోని వి.వీ.ఏ., వి.హెచ్.ఏ. మరియు యం.పి.ఈ.ఓ.లకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం డి.పి.యం.యూ. కార్యాలయంలో నిర్వహించారు.×ఈ కార్యక్రమంలో ఏ డి ఏ జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత వ్యవసాయ సమస్యలు ? పంటల దిగుబడులు తగ్గడం, భూమి ఆరోగ్యం దెబ్బతినడం, ఆహార నాణ్యత లో తగ్గుదల, ప్రజల ఆరోగ్యం పై ప్రభావం, వాతావరణ మార్పులు వంటి సమస్యలకు పరిష్కారం ప్రకృతి వ్యవసాయం అవడం ముఖ్యమని చెప్పారు. అంతేకాకుండా, ప్రకృతి వ్యవసాయంలో నిరూపిత ఆధునిక శాస్త్రీయ విధానాలు గౌరవ ఈ.వి.సి గారి వీడియో ద్వారా వివరించబడ్డాయి. భూసారం, మొక్కల ఆహారం తయారు చేసి భూమికి అందించడం, భూలో సూక్ష్మజీవుల వృద్ధి సజీవంగా ఉండే విధానం, భూమిని 365 రోజులు సూర్యరశ్మి ప్రత్యక్ష ప్రభావం నుంచి కప్పి వివిధ పంటలతో చొప్పించడం, పంట వైవిధ్యం మరియు .పి ఎం డి ఎస్ (నవధాన్యాలు) ఉపయోగాలు కార్యక్రమంలో వివరించారు. ఏ డి పి ఎం అబ్దుల్ సలామ్ ఈ కార్యక్రమాన్ని ప్రజలు భాగస్వామ్యంగా ముందుకు తీసుకెళ్లాలని, అందుకు ఆఖీఆం / ాఇఖీఖ సహకారంతో జిల్లా లోని పొదుపు సంఘాలను వేదికగా చేసుకొని ప్రకృతి వ్యవసాయం సులభంగా విస్తరించవచ్చని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యన్ యాఫ్ఏ. సునంద, వై.పి. మౌనిక, యన్.యాఫ్. యం.టీ. మౌనిక, యం.టీ. రమాదేవి, మరి యు నంద్యాల డివిజన్ వి.వీ.ఏ., వి.హెచ్.ఏ., యం.పి.ఈ.ఓ.లు పాల్గొన్నారు.



# జిఎస్టీ 2.0 ద్వారా సామాన్య ప్రజానికానికి ఊరట

## వాతావరణ మార్పులపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల,, సెప్టెంబరు 26:-(శ్రీచక్ర) ×కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ ? సూపర్ సేవింగ్స్) ద్వారా సామాన్య ప్రజలకు ఊరట లభించిందని, ఈ విషయం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లతో జిఎస్టీ 2.0 (సూపర్ జిఎస్టీ–సూపర్ సేవింగ్స్), కుసుమ్/సోలార్ సంస్థలకు భూకేటాయింపులు, వాతావరణ మార్పులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిఎస్టీ తగ్గింపు వల్ల సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందుతారని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రముఖ కూడళ్లలో హోర్డింగులు, వాల్ పోస్టర్లు ఏర్పాటు చేయాలని వాణిజ్య పన్నుల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు తెలిసేలా కూడా హోర్డింగులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండల, గ్రామ స్థాయిలో జరిగే కార్యక్రమాల్లో జిఎస్టీ తగ్గింపు వివరాలను ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా తెలియజేయాలని, ప్రజా ప్రతినిధులను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. సెప్టెంబరు 25 నుండి అక్టోబరు 19 వరకు జరిగే వివిధ అవగాహన కార్యక్రమాల ద్వారా జిఎస్టీ లబ్ధి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. స్థానిక వ్యాపారస్తులతో కలిసి జిఎస్టీ పరిధిలోకి వచ్చే వస్తువులపై స్టాల్స్ ఏర్పాటు చేసి మేళాలను నిర్వహించాలన్నారు. జిఎస్టీ 2.0కు సంబంధించి మొబైల్ యాప్ లో అధికారులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా వాతావరణ మార్పుల దృష్ట్యా తుఫానులు, భారీ వర్షాలు ఎదురయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, జిఎస్టీ 2.0 వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, ఆరోగ్య భీమా, క్యాన్సర్ నివారణ ఔషధాలపై పూర్తిగా జిఎస్టీ రద్దు చేయడం ద్వారా ప్రజలకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు. జిఎస్టీ క్యాల్కులేటర్ ఉపయోగించి వస్తువులపై ఎంత మేర ఆదా అయిందో తెలుసుకోవచ్చన్నారు. అన్ని జిల్లాలలో జిఎస్టీ చాంపియన్లుగా జాయింట్ కలెక్టర్లను నియమించామని, వారి కార్యాలయాల్లో ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. కుసుమ్/సోలార్ సంస్థలకు సంబంధించి పెండింగ్ భూకేటాయింపులు తక్షణమే పూర్తి చేయాలని కూడా కలెక్టర్లను ఆదేశించారు. రానున్న రోజుల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని, ముఖ్యంగా మత్తు పదార్థాల నివారణలో జిల్లా ఎస్పీతో సమన్వయం చేస్తూ ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ మురళీ మనోహర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పిఎం సూర్య ఘర్ లక్ష్యాన్ని అధిగమించాలి

## బ్యాంకర్ల సహకారంతో లబ్ధిదారులకు ఋణాలు మంజూరు చేయించండి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





నంద్యాల , సెప్టెంబరు 26:(శ్రీచక్ర) –×ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సమగ్రంగా అమలు చేసి, నిర్ణీత లక్ష్యాన్ని పూర్తి చేయడమే కాకుండా దానిని అధిగమించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ పథకం అమలు ప్రగతిని సమీక్షించారు.×జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా లబ్ధిదారులకు సౌర విద్యుత్ ప్రయోజనాలు అందించేందుకు పూర్తి స్థాయి అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేలా చూడాలని విద్యుత్ శాఖ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి అర్హుడిని పథకంలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఆర్థిక చేయూత అవసరమైన లబ్ధిదారులకు బ్యాంకర్ల సహకారంతో తక్షణమే ఋణాలు మంజూరు చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్యాంకులు సకాలంలో స్పందించి ప్రజలు లబ్ధి పొందేలా చూడాలని సూచించారు. జిల్లాలోని కోవెలకుంట్ల, సంజామల, బనగానపల్లె, జలదుర్గం, ప్యాపిలి మండలాల్లో నిర్ణీత లక్ష్యంతో పోలిస్తే తక్కువ పురోగతి సాధించారని, వెంటనే వేగవంతమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న వారం రోజుల్లోగా 2 వేల లక్ష్యం పూర్తి చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని ఆమె సూచించారు. అలాగే, గ్రామాల్లో జరిగే గ్రామ సభల సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేసి, ప్రజలకు పిఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలను వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఇంటికీ సౌర విద్యుత్ చేరేలా, ఈ పథకం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆర్థిక ఆదా సాధ్యమవుతుందని ప్రజల్లో విశ్వాసం కల్పించాలన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయండి

తుగ్గలి, సెప్టెంబర్ 26 (శ్రీచక్ర) : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఆయా గ్రామాలకు సంబంధించిన ఆ గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులు సంయుక్తంగా కలిసి మండల స్థాయి అధికారులతో కలిసి సమిష్టిగా కృషి చేయాలని, అలా చేస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి పథంలో నడుస్తాయని ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఇందులో భాగంగానే శుక్రవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని సమావేశ భవనంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు పంచాయతీ కార్యదర్శిలకు గ్రామ పంచాయతీల అభివృద్ధి వాటి నిర్వహణపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఆ గ్రామ పంచాయతీకి సంబంధించి ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమం జరిగినప్పటికీ ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఆ గ్రామ పంచాయతీలకు సంబంధించిన (సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటీసీ) ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం వారికి ముందస్తు సమాచారాన్ని అందించి వారిని తప్పనిసరిగా ఆరోజు ఆహ్వానించాలని ఒకవేళ వారు ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలపై వాటి వినియోగానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు.

# గో సంరక్షణ పథకానికి విరాళము



శ్రీశైలం సెప్టెంబర్ 26 శ్రీశైల మహాక్షేత్రంలో గో సంరక్షణ పథకానికి విజయవాడ వాస్తవ్యులు పి బాలసుబ్రమణ్య శ్రీనివాస్ 1,00,116 విరాళాన్ని పర్యవేక్షకులు కె.అయ్యన్నకు శుక్రవారం నాడు అందజేశారు. దేవస్థానం తరపున దాతలకు తగు రసీదు ప్రసాదాలు శేష వస్త్రాలు అందజేయడం జరిగింది.

# మల్లన్న సన్నిధిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం సెప్టెంబర్ 26 (శ్రీచక్ర) శ్రీశైలం మహా క్షేత్రంలో మల్లన్న సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు దసరా మహోత్సవముల సందర్భంగా ప్రతీరోజు సాయంత్రం ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్ద పలు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి నిత్య కళారాధన వేదిక క్రమసంఖ్య 1 2 సమయము పేరు కార్యక్రమము సాయంత్రం గం. 6.00ల నుంచి రాత్రి 8.00 గంటల వరకు శ్రీ టి.ఎ. విశాలాక్షి మరియు వారి బృందం, సికింద్రాబాద్ వారిచే గాత్ర కచ్చేరి రాత్రి గం. 8.00 ల నుంచి శ్రీ విభూది లోవరాజు మరియు వారి బృందం, రాజమండ్రి వారిచే పార్వతీకల్యాణం నిర్వహించబడ్డాయి.

# అఖండ ఆన్ ఫైర్

విజయవాడ, సెప్టెంబర్ 26,హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఏదో కొంత ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు కనిపిస్తుంది. ఆయన సినీ ఇండ్రస్ట్రీలో తనకంటే జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడం చాలా తక్కువ. ఆయనకు రాజకీయాలకంటే సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే గత కొద్ది రోజుల నుంచి నందమూరి బాలకృష్ణ శాసనసభ సమావేశాలకు హాజరవుతున్నారు. ఆయనలో ఉన్న కోపాన్ని సమావేశాల్లో వెళ్లగక్కారు. తనలో దాచిపెట్టుకున్న అసహనాన్ని సభలో వెళ్లగక్కేందుకు బాలకృష్ణ ఏమాత్రం వెనకాడ లేదు. నిజానికి నందమూరి బాలకృష్ణ ఏదున్నానటిగా మాట్లాడతారంటారు. ఆయన అభిమానుల విషయంలోనూ అదే రేంజ్ లో తన అభిమానాన్ని కానీ, తన అసహనాన్నివ్యక్తం చేస్తారు. కొన్నిసార్లు అభిమానులపై చేయి చేసుకుని వివాదలో చిక్కుకున్నారు. అలాంటి నందమూరి బాలకృష్ణ ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో చిరంజీవి, జగన్ పై తీవ్ర వ్యాఖ్యలుచేయడం కూడా అదే కారణమని తెలుగుదేశం పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే జనసేనకు చెందిన మంత్రి కందుల దుర్గేష్ పై కూడా ఆయన మండిపడ్డారు. అలాగే కామినేని శ్రీనివాస్ తీరుపై కూడా నందమూరి బాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు కారణాలు కూడా ఉన్నాయి. నందమూరి బాలకృష్ణ రాజకీయంగా ఎలాంటి పదవి కోరుకోరు. కానీ తనకు ప్రాధాన్యత కోరుకోవడంలో మాత్రం ముందుంటారు.అదే ఈరోజు జరిగింది. శాంతి భద్రతల విషయంలో అసెంబ్లీలో జరిగిన చర్చలో కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి జగన్ ను సినీ ప్రముఖులు కలిసేందుకు వచ్చారని, అయితే అప్పుడు జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడంతో ఇంటికి వచ్చిన సినీ ప్రముఖులు నాటి సినీ ఫొటోగ్రఫీ మంత్రి పేర్ని నానికి చెప్పారు. తర్వాత తాను ఇంతమందిని తీసుకు వస్తే ఎందుకు ఆయన కలవడం లేదని గట్టిగా అడిగిన తర్వాత జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారని కామినేని శ్రీనివాస్ తఅన్నారు. దీనికి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కామినేనిశ్రీనివాస్ అసెంబ్లీలో అబద్ధాలు చెబుతున్నారన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడితే నాడు సైకో జగన్ అపాయింట్ మెంట్ ఇచ్చారనడం అబద్ధమని తెలిపారు. చిరంజీవి కాదు గదా ఎవరూ అడగలేదని నందమూరి బాలకృష్ణ గట్టిగా అన్నారు. చుక్కలు చూపిస్తున్నారుగా తొమ్మిదో ప్లేస్ లోనా? అలాగే ఫిలిం డెవలెప్ మెంట్ కోసం జాబితాను తయారు చేయాలని తనకు ఒక ఆహ్వాన పత్రం వచ్చిందని, అందులో తన పేరును తొమ్మిదో సంఖ్యలో ఉందని నందమూరి బాలకృష్ణ అన్నారు. నా పేరును తొమ్మిదో ప్లేస్ లో చేర్చిందెవరు? మమ్మల్ని గౌరవించరా? అంటూ ప్రస్తుత టూరిజం సినిమా టోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ను నేరుగా సభలో ప్రశ్నించారు. బాలయ్య సభలో ఇలా వ్యవహరించడానికి తనలో ఇన్నాళ్లు దాచుకున్న బాధను అసెంబ్లీలో వెళ్లగక్కారన్నారు. తాను పవన్ కల్యాణ్ కంటే రాజకీయంగా, సినీరంగలో సీనియర్ నని నందమూరి బాలకృష్ణ చెప్పీ చెప్పకుండానే సభలో ఉన్న అందరికీ చెప్పే ప్రయత్నం చేశారని సభలో ఉన్న ఎమ్మెల్యేలు చర్చించుకుంటునునారు.



# కొత్తగా కారవాన్ పార్క్




విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

## అమరావతిలా సీఆర్డీఏ సొంత భవనం

అమరావతి సెప్టెంబర్ 26, అమరావతి సరికొత్త సంచలనాలకు వేదికగా మారుతోంది. అమరావతి లోని సచివాలయ ప్రాంగణంలో 16,000 మందికి పైగా ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రం నలుమూలల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు, వారి కుటుంబ సభ్యులు అమరావతి చేరుకున్నారు. అమరావతిలో జరుగుతున్న నిర్మాణాలను ఎక్కువమంది పరిశీలించారు. ఈ కార్యక్రమంతో అమరావతి పునర్నిర్మాణ పనుల గురించి, అక్కడ ప్రగతి గురించి మరింత ప్రచారం జరగనుంది. సాధారణంగా విద్యాధికులు, ఉద్యోగులు కూటమి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు భారీ డీఎస్సీ నియామకంతో అభ్యర్థులు సైతం సంతృప్తితో ఉన్నారు. కచ్చితంగా వారు అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో సానుకూల ప్రచారం చేస్తారని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అందుకే అమరావతి కేంద్రంగా నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అమరావతిలో సిఆర్డిఏ కార్యాలయంఅందుబాటులోకి వచ్చింది. దసరాకు ఈ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అడుగడుగునా ఆధునిక నిర్మాణ శైలి, ఆకట్టుకునే ఇంటీరియర్స్, సిబ్బంది కోసం వర్క్ స్టేషన్లు.. ఇలా సకల సౌకర్యాలతో సిఆర్డిఏ ప్రధాన కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డు పక్కన.. రాయపూడి సమీపంలో ఈ భవనం దాదాపు పూర్తయింది. అమరావతిలో నియామక పత్రాలు అందుకునేందుకు వచ్చిన అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. మిగతా నిర్మాణాలను సైతం చూస్తున్నారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షించేది సిఆర్డిఏ. అటువంటి విభాగానికి ప్రత్యేక భవనం ఉండాలని భావించింది టిడిపి ప్రభుత్వం. సిఆర్డిఏ ప్రాజెక్టు కార్యాలయ పనులు ప్రారంభించింది. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భవన నిర్మాణ పనులు ఆగిపోయాయి. కానీ 2024 ఎన్నికల కు ముందు వైసీపీ ప్రభుత్వం హడావిడి చేసింది. కానీ పూర్తి చేయలేకపోయింది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఎక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. పది నమూనాలు తయారు చేసి వెబ్సైట్లో ఉంచారు. ప్రజల నుంచి ఓటింగ్ కోరారు. ఎక్కువమంది ఏ నమూనాకు ఓటు వేశారో దాని ప్రకారం భవనం ఎలివేషన్ రూపొందించారు. కార్యాలయ ముఖద్వారానికి సంబంధించి లైటింగ్ డిజైన్ సైతం ఓటింగ్ పెట్టారు. అయితే సి ఆర్ డి ఏ భవనం లో ప్రతి విభాగం ప్రత్యేకమైనదే. కార్యాలయం ముందు భాగంలో ఎత్తైన జాతీయ జెండా పోస్ట్ ఏర్పాటు చేశారు. శబ్దాన్ని నియంత్రించేందుకు అంతర్గతంగా బాఫీల్ సీలింగ్ నిర్మించారు. ప్రస్తుతం ఈ భవనం అమరావతిలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ దసరాకు భవనం ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అమరావతిలో ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు వెళు _న్నవారు భవనాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు.

## ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 26, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

## కోళ్లలతో నిండిపోయిన పోలీస్ స్టేషన్

ఏలూరు, సెప్టెంబర్ 26, పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు పోలీస్ స్టేషన్ కోడిపుంజులతో నిండిపోయింది. కోడిపుంజుల కొక్కొరొక్కో శబ్ధాలతో ఆకివీడు పోలీస్ స్టేషన్ మార్మోగింది. దీంతో స్టేషన్‌కు వచ్చిన వారంతా ఈ దృశ్యాన్ని ఆసక్తిగా గమనించారు. అయితే గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కోడిపుంజుల చోరీలు జరుగుతున్నాయి. దీనిపై కోడిపుంజుల పెంపకందారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఓ దొంగను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. వాటిని ఇలా స్టేషన్‌లో ఉంచారు.సాధారణంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్తే ఏం కనిపిస్తాయ్.. పోలీసులు, ఖాకీ చొక్కాలు, ఖైదీలు, నిందితులు, బాధితులు ఇలా వీరంతా కనిపిస్తారు.. తమ సమస్యలు చెప్పుకునేందుకు కొందరు.. తమను ఇబ్బంది పెడుతున్న వారి గురించి ఫిర్యాదులు చేసేందుకు మరికొందరు.. న్యాయం కావాలని కొందరు, అన్యాయం చేస్తున్నారని మరికొందరు.. పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తూ ఉంటారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారు పోలీసులు.. కానీ అదేం విచిత్రమో.. ఆ పోలీస్ స్టేషన్‌కు వెళ్తే మాత్రం కోడిపుంజులు దర్శనమిస్తున్నాయి. కొక్కొరొక్కో అనే శబ్ధాలతో పోలీస్ స్టేషన్ ప్రాంగణం మార్మోగుతోంది.. అదేంటీ పోలీస్ స్టేషన్‌లో కోడిపుంజులు ఏం చేస్తున్నాయనేదీ తెలుసుకోవాలంటే పూర్తి కథనంలోకి వెళ్లాల్సిందే.పశ్చిమగోదావరి జిల్లా.. అతిథి గౌరవాలకు, సంక్రాంతి పండగ శోభకు పెట్టింది పేరు. ఇక కోడిపందేల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంక్రాంతి పండుగ మూడు రోజులు బరిలోకి దిగి కోడి తొడకొట్టాల్సిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో కోడిపుంజుల పెంపకం ఎక్కువ. అయితే ఈ మధ్యకాలంలో జిల్లాలో కోడిపుంజుల చోరీలు మొదలయ్యాయి. ఆకివీడు , చెరుకుమిల్లి, అయిభీమవరం, పెదకాపవరం, కాళ్ల ఉండి మండలాల పరిధిలో గత కొన్ని రోజులుగా మేలు జాతి రకపు కోడి పుంజులు దొంగతనానికి గురయ్యాయి. ఈ నేపథ్యంలో కోడి పుంజుల పెంపకందారులు తమ కోడిపుంజులను ఎవరో దొంగలు చోరీ చేశారంటూ పోలీసులను ఆశ్రయించారు. సుమారుగా 50 కోడిపుంజులను దొంగతనం చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు ఈ కోడిపుంజుల దొంగల మీద ప్రత్యేక దృష్టి సారించారు. ఆకివీడు ఎస్సై నాగరాజు ఈ కేసును విచారించారు. ఈ క్రమంలోనే కోడిపుంజులను చోరీ చేస్తు?న్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 27 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 27 కోడిపుంజులను ఆకివీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉంచారు. దీంతో పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా కోడిపుంజుల కొక్కొరొక్కోలతో మార్మోగుతోంది. పోలీస్ స్టేషన్‌కు వచ్చిపోయే వారు కూడా వీటిని ఆసక్తిగా చూస్తున్నారు. స్వాధీనం చేసుకున్న కోడిపుంజుల యజమానులకు తిరిగి వాటిని అప్పగించే వరకూ ఈ బాధలు తప్పేట్లు లేవని పోలీసులు అనుకుంటున్నారట.

## ఏపీలో 23వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్

అనంతపురం సెప్టెంబర్ 26, సత్యసాయి జిల్లాలో 23 వేల ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కానుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు కేటాయించిన భూములను కలుపుతారు. 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది. బెంగళూరుకు దగ్గరగా ఉండటంతో ఐటీ పరిశ్రమలకు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నారు. భూసేకరణకు ప్రభుత్వం రూ.2 వేల కోట్లు మంజూరు చేసింది.ఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకానుంది. ఏకంగా 23వేల ఎకరాల్లో ఈ మెగా పార్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో కొడికొండ చెక్‌పోస్టు సరిహద్దులో ఈ పార్కు ప్లాన్ చేస్తుండగా.. లేపాక్షి నాలెడ్జ్ హబ్‌కు గతంలో కేటాయించిన భూములను కూడా ఇందులో కలుపుతారు. మొత్తం 16 రకాల పరిశ్రమల కోసం జోన్లుగా విభజిస్తారు. లీ అండ్ అసోసియేట్స్ సంస్థ ఈ పార్కుకు మాస్టర్‌ప్లాన్ తయారు చేస్తోంది. లేపాక్షికి గతంలో ఇచ్చిన 8,844 ఎకరాలు పోగా మిగిలిన భూమిని సేకరిస్తున్నారు. టేకులోడు దగ్గర 2 వేల ఎకరాల భూమిని సేకరించేందుకు ఏపీఐఐసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఈ పార్కులో స్పేస్, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్, ఐటీ వంటి పరిశ్రమలు ఉంటాయి. అధికారులు ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖ నగరానికి మాస్టర్‌ప్లాన్ అందించిన లీ అండ్ అసోసియేట్స్ సంస్థకు మాస్టర్ ప్లాన్ బాధ్యతను అప్పగించారు.ఈ భారీ పారిశ్రామిక పార్కు కోసం దాదాపు 14 వేల ఎకరాల భూమిని సేకరించాలని ఏపీఐఐసీ భావిస్తోంది. భూమి సేకరణకు రూ.800 కోట్లు అవసరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# మంత్రులను నిలదీస్తున్న ఎమ్మెల్యేలు

విజయవాడ, సెప్టెంబర్ 26, ఏపీలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం శాసనసభ సమావేశాలు జరుగుతున్నాయి. మరోవైపు శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే వాయిస్ వినిపిస్తోంది. శాసనసభకు మాత్రం వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. తమకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభలో అడుగు పెడతానని జగన్మోహన్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో విపక్షం లేకపోవడంతో శాసనసభ అంత రక్తి కట్టించడం లేదు. అయితే గత రెండు రోజులుగా జరుగుతున్న సమావేశాల తీరు చూస్తుంటే మాత్రం.. అధికార కూటమిలోనే కొన్ని పార్టీలు ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు జనసేన మంత్రులను.. టిడిపి మంత్రులను జనసేన ఎమ్మెల్యేలు ప్రశ్నలు సంధిస్తున్నారు. శాఖల పరమైన వైఫల్యాలను ఎండగడుతున్నారు. నిలదీసినంత పని చేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల రూపంలోనే ఈ ప్రశ్నలు లేవనెత్తుతుండగా.. ఈ ప్రభావం కూటమిపై పడుతుందన్న ఆందోళన అన్ని పార్టీల్లో ఉంది.కూటమి అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోంది. మరో 15 ఏళ్ల పాటు కూటమి ఇలానే కొనసాగుతుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తేల్చి చెబుతున్నారు. అయితే దీనిపై ఎక్కడైనా జనసేన నేతలు మాట్లాడితే చర్యలకు ఉపక్రమిస్తున్నారు. కూటమి ధర్మానికి విఘాతం కల్పించిన చాలామంది ఇన్చార్జిలపై వేటు వేశారు కూడా. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితిని అదుపులోకి తెచ్చినా.. శాసనసభలో వ్యవహారం చూస్తుంటే మాత్రం రెండు పార్టీల మధ్య సమన్వయం దెబ్బతింటుందన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఒకరిపై ఒకరు ప్రశ్నలు వేసుకుంటూ సమాధానాలు రాబెడుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది ఎమ్మెల్యేల తడబాటు కూడా కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. కూటమి ఎమ్మెల్యేలే ప్రతిపక్ష పాత్ర పోషిస్తుండడం విశేషం.రెండు రోజుల కిందట శాసనసభలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డుపై విమర్శలు చేశారు. ఏదైనా పనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులను సంప్రదిస్తే.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావాలని చెబుతున్నారని.. ఇదేం తీరు అని ప్రశ్నించారు. అయితే దీనిపై పవన్ కళ్యాణ్ సైతం సానుకూలంగా స్పందించారు. సరైన జవాబు ఇచ్చారు. అయితే టిడిపి ఎమ్మెల్యే ఏకంగా డిప్యూటీ సీఎం ను ప్రశ్నించడం ఏంటనేది జనసైనికుల నుంచి వినిపిస్తున్న మాట. బోండా ఉమా ఉద్దేశపూర్వకంగానే ప్రశ్నించారని.. గతంలో కూడా పవన్ కళ్యాణ్ పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తు చేస్తున్నారు జనసైనికులు.టిడిపి సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిరేషన్ మాఫియా పై మాట్లాడారు. పౌర సరఫరాల శాఖ పనితీరు మెరుగు పడలేదని ఆక్షేపించారు. రేషన్ బియ్యం విషయంలో ప్రభుత్వం గత ప్రభుత్వ వైఖరిని అనుసరిస్తోందని పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దీంతో ఇరకాటంలో పడ్డారు. వాస్తవానికి పౌరసరఫరాల శాఖ మంత్రిగా నాదెండ్ల మనోహర్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. రేషన్ బియ్యం మాఫియాను కట్టడి చేసేందుకు కఠిన చర్యలు ఉపకమిస్తున్నారు. అయినా సరే సీనియర్ ఎమ్మెల్యే గా ఉన్న గోరంట్ల బుచ్చయ్య చౌదరి అలా వ్యాఖ్యలు చేయడం ఏంటని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఉద్దేశపూర్వకంగానే చేశారని అనుమానిస్తున్నారు.ఇంకోవైపు తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి మంత్రులకు భిన్న ప్రశ్నలు వేశారు. వారి శాఖల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. తన నియోజకవర్గంలో రహదారులు బాగా లేవని.. కాంట్రాక్టర్ను అడిగితే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లిస్తే రోడ్ల మరమ్మత్తులు చేపడతామని అన్నారని.. మన ప్రభుత్వం రహదారులను బాగు చేయకపోతే ప్రజల్లో చెడ్డ పేరు తెచ్చుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రహదారులు మెరుగు పడటం లేదని జనసేన ఎమ్మెల్యే వ్యాఖ్యానించి ప్రభుత్వాన్ని ఇరకాటం లో పెట్టారు. అయితే ఇవి ప్రజా సమస్యలుగా చూస్తే పర్వాలేదు.. కానీ మిత్రపక్ష మంత్రులపై నిలదీసినంత పని చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. ఇది ఎంతవరకు వెళ్తుందో నన్న అనుమానం కలుగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## ఇండోపాక్ జట్లు ఫైనల్లో ఎన్ని సార్లు తలపడ్డాయి? ఎప్పుడెప్పుడు ఎవరెవరు గెలిచారంటే?

దుబాయ్: ఆసియాకప్‌లో ఆదివారం సెప్టెంబర్ 28వ తేదీన ఇండోపాక్‌జట్లు ఫైనల్లో పోటీపడనున్నాయి. ఆసియాకప్ టోర్నమెంట్‌కు 41 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అయితే ఇప్పటి వరకు మల్టీనేషనల్ టోర్నీల్లో అయిదుసార్లు ఇండో, పాక్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. అయిదింటిలో పాకిస్థాన్ మూడు సార్లు ఫైనల్స్ గెలిచింది. తొలిసారి ఇండోపాక్ జట్లు వరల్డ్ చాంపియన్‌షిప్ క్రికెట్ ఫైనల్లో తలపడ్డాయి. ఆ టోర్నమెంట్ 1985లో జరిగింది. ఆ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించింది. చివరిసారి రెండు జట్లు 2017లో చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడాయి. ఆ మ్యాచ్‌లో 180 రన్స్ తేడాతో పాకిస్థాన్ గెలుపొందింది.ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 9 వికెట్లు కోల్పోయి 176 రన్స్ చేసింది. జావెద్ మియందాద్ 92 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారత



బౌలర్ కపిల్ దేవ్ 23 పరుగులిచ్చి మూడు వికెట్లు, శివరామకృష్ణన్ 35 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నారు. ఆ తర్వాత రవిశాస్త్రి 63, శ్రీకాంత్ 67 రన్స్ స్కోరు చేసి 8 వికెట్ల తేడాతో ఇండియాకు విజయాన్ని అందించారు.ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 245 రన్స్ చేసింది. సునీల్ గవాస్కర్ 134 బంతుల్లో 92 రన్స్ చేశాడు. అయితే పాకిస్థాన్ ఆ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. చివరి బంతికి జావెద్ మియందాద్ సిక్సర్ కొట్టి భారత్‌ను నిరాశ పరిచాడు. చేతన్ శర్మ బౌలింగ్‌లో అతను సిక్సర్ బాదాడు. మియందాద్ 114 బంతుల్లో 116 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.పాకిస్థాన్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 6 వికెట్లకు 250 రన్స్ స్కోర్ చేసింది. సయిద్ అన్వర్ 47, ఆమిర్ సోహెల్ 69, బాసిత్ అలీ 57 రన్స్ స్కోర్ చేశారు. చేజింగ్ ఇండియా తడబడింది. 211 పరుగులకే ఆలౌటైంది. వినోద్ కాంబ్లీ ఒంటిరి పోరాటం చేశాడు. అతను 56 రన్స్ స్కోర్ చేశాడు.ఫైనల్లో గౌతం గంభీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 54 బంతుల్లో 75 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ కూడా 16 బంతుల్లో 30 రన్స్ చేశాడు. దీంతో ఇండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 157 రన్స్ చేసింది. దీనికి బదులుగా పాకిస్థాన్ ధీటుగా ఆడినా 152 రన్స్‌కే ఆలౌటైంది. మిస్బా ఉల్ హక్ ఒంటరి పోరాటం చేసినా ఓటమి తప్పలేదు.టోర్నీలో ఫేవరేట్‌గా పోటీలో దిగిన భారత్ అనూహ్యతి రీతిలో ఫైనల్లో ఓడింది. పాక్ బ్యాటర్ ఫకర్ జమాన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 114 రన్స్ స్కోర్ చేశాడు పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 338 రన్స్ చేసింది. ఇక చేజింగ్ ఇండియా బ్యాటింగ్ లైనప్ తడబడింది. రోహిత్, విరాట్, ధావన్ వికెట్లను ఆమిర్ తీశాడు. ఇండియా 158 రన్స్ కే ఆలౌటై.. 180 రన్స్ తేడాతో ఓడిపోయింది.

## ముంబై ఇండియన్స్‌లోకి సునీల్ గవాస్కర్..?

టీమిండియా దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టుకు ఆడాలనుకుంటున్నాడు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించాడు. తనను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకోవాలని ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాను కోరినట్లు తెలిపాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.ఆసియా కప్ 2025 టోర్నీలో టీమిండియా దుమ్మురేపుతోంది. వరుసగా ఐదు మ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గత బుధవారం బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతోనే ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆసియా కప్ టోర్నీకి సునీల్ గవాస్కర్ కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ అనంతరం సునీల్ గవాస్కర్.. హార్దిక్ పాండ్యా సుదీర్ఘంగా మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్ సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ హోస్ట్ ప్రశ్నించాడు.హార్దిక్ పాండ్యాతో ఏం మాట్లాడారని వివరణ కోరాడు. ఇందుకు సునీల్ గవాస్కర్ తనదైన శైలిలో సమాధానమిచ్చి నవ్వులు పూయించాడు. ముంబై ఇండియన్స్ కెప్టెప్ అయిన హార్దిక్ పాండ్యాను ఐపీఎల్‌లో తనను పరిగణలోకి తీసుకోవాలని కోరానని చెప్పాడు. దాంతో హోస్ట్ పగలబడి నవ్వాడు. ఈ వీడియోపై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు.



ఎటకారంలో గవాస్కర్‌ను మించినోడు లేడని కామెంట్ చేస్తున్నారు.తన కెరీర్‌లో 125 టెస్టులు ఆడిన గవాస్కర్ 10122 పరుగులు చేశాడు. ఇందులో 34 శతకాలు ఉన్నాయి. 108 వన్డేల్లో 3092 పరుగులతో రాణించాడు. 1983 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సునీల్ గవాస్కర్ ఒక సభ్యుడు. అతని సారథ్యంలో టీమిండియా వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలిచింది.మరోవైపు ముంబై ఇండియన్స్‌తోనే తన ఐపీఎల్ కెరీర్ ప్రారంభించిన హార్దిక్ పాండ్యా 2021 వరకు ఆ జట్టుకే ఆడాడు. ఐపీఎల్ 2022 మెగా వేలానికి ముందు అతను గుజరాత్ టైటాన్స్‌కు వెళ్లి ఆ జట్టు సారథ్యం బాధ్యతలు చేపట్టాడు. అరంగేట్ర సీజన్‌లోనే టైటిల్ అందించిన హార్దిక్ పాండ్యా.. ఆ మరుసటి ఏడాది రన్నరప్ టైటిల్ అందుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు క్యాష్ డీల్ ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ జట్టులోకి వచ్చి సారథ్య బాధ్యతలు చేపట్టాడు. అయితే ఐపీఎల్ 2020 నుంచి ముంబై ఇండియన్స్ ఒక్క టైటిల్ కూడా గెలవలేదు.

## కేఎల్ రాహుల్ శతకం.. టీమిండియా ఘనవిజయం!

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫామ్ అందుకున్నాడు. ఆస్ట్రేలియా-ఏ జరిగిన రెండో అనధికారిక టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో ఈ వెటరన్ టీమిండియా బ్యాటర్ భారీ శతకంతో చెలరేగాడు. 210 బంతుల్లో 16 ఫోర్లు, 4 సిక్స్‌లతో 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతనికి తోడుగా సాయి సుదర్శన్(172 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 100) కూడా శతక్కొట్టడంతో ఈ మ్యాచ్‌లో భారత్-ఏ జట్టు ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది.412 పరుగుల భారీ లక్ష్యఛేధనలో భారత్-ఏ 91.3 ఓవర్లలో 5 వికెట్లకు 413 పరుగులు చేసి గెలుపొందింది. రాహుల్, సాయి సుదర్శన్‌కు తోడుగా కెప్టెన్ ధ్రువ్ జురెల్(66 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 56) హాఫ్ సెంచరీతో రాణించాడు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి(16 నాటౌట్)తో కలిసి కేఎల్ రాహుల్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా-ఏ జట్టు 420 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 194 పరుగులకే కుప్పకూలింది. సాయి సుదర్శన్(75) మినహా అంతా విఫలమయ్యారు. 226 పరుగుల భారీ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా 185 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్, మనవ్ సుతార్ మూడేసి వికెట్లు తీయగా.. సిరాజ్, యశ్ ఠాకూర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌తో ఆధక్యంతో భారత్ ముందు 412 పరుగుల లక్ష్యం నమోదవ్వగా.. భారత్-ఏ 413 పరుగులు చేసి గెలుపొందింది.అక్టోబర్ 2 నుంచి సొంతగడ్డపై వెస్టిండీస్‌తో టీమిండియా రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. తొలి మ్యాచ్ అహ్మదాబాద్ వేదికగా జరగనుంది. ఈ టెస్ట్ సిరీస్ కోసం భారత సెలెక్షన్ కమిటీ 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో విఫలమైన కరుణ్ నాయర్‌పై వేటు పడగా.. గాయంతో రిషభ్ పంత్ దూరమయ్యాడు. ఆకాష్ దీప్‌కు చోటు దక్కలేదు. రిషభ్ పంత్ గైర్హాజరీ నేపథ్యంలో వైస్ కెప్టెన్సీ బాధ్యతలు జడేజాకు దక్కాయి. భారత్-ఏ జట్టు తరపున మెరుగైన ప్రదర్శన చేసిన దేవదత్ పడిక్కల్‌కు అవకాశం దక్కగా..అభిమన్యు ఈశ్వరన్‌కు నిరాశే ఎదురైంది.శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా(వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్,కేఎల్ రాహుల్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), సాయి సుదర్శన్.




## గాయంతో ఇండియా టూరుకు విండీస్ యువ బౌలర్ జోసెఫ్ దూరం



ముంబై : వెస్టిండీస్ యువ సంచలన బౌలర్ షామర్ జోసెఫ్( భారత్ టూరు నుంచి దూరం అయ్యాడు. గాయం కారణంగా అతన్ని తుది జట్టు నుంచి తప్పించారు. అక్టోబర్ రెండో తేదీ నుంచి భారత్, వెస్టిండీస్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. జోసెఫ్ స్థానం విండీస్ బోర్డు ఆల్‌రౌండర్ జోహన్ లేయిన్‌కు స్థానం కల్పించింది. ఈ విషయాన్ని విండీస్ క్రికెట్ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటించింది. అయితే 26 ఏళ్ల బౌలర్ జోసెఫ్‌కు ఎటువంటి గాయం అయ్యిందన్న విషయాన్ని వెల్లడించలేదు. అక్టోబర్ 18వ తేదీ నుంచి బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్ సమయంలో జోసెఫ్‌పై మళ్లీ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు విండీస్ బోర్డు చెప్పింది.షామర్ జోసెఫ్ లేకపోవడం విండీస్‌కు పెద్ద దెబ్బే. గయానాకు చెందిన ఆ స్పీడ్ బౌలర్ ప్రస్తుతం టాప్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు 11 టెస్టులు ఆడిన అతను 51 వికెట్లు తీసుకున్నాడు. 21.66 సగటుతో అతను వికెట్లు తీశాడు. జోసెఫ్ స్థానంలో తీసుకున్న లేయిన్ వయసు 22 ఏళ్లు. అతను బార్బడోస్‌కు చెందిన ఆల్‌రౌండర్. 19 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అతను 495 రన్స్ స్కోర్ చేసి, 66 వికెట్లు తీసుకున్నాడు.

## మేం ఎవరినైనా ఓడించగలం: భారత్‌కు పాక్ కెప్టెన్ సవాల్

ఆసియా కప్ 2025 ఫైనల్లో భారత్‌తో తలపడేందుకు అర్హత సాధించిన తర్వాత పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా తన జట్టు అద్భుతంగా ఆడిందని పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. బంగ్లాదేశ్‌పై స్వల్ప తేడాతో గెలుపొందడంపై మాట్లాడిన పాకిస్తాన్ కెప్టెన్.. ఫైనల్‌లో భారత్‌ను ఓడించే సత్తా తమ జట్టుకు ఉందని పూర్తి విశ్వాసం చూపించారు.మ్యాచ్ అనంతరం పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా మాట్లాడుతూ, "ఇలాంటి కష్టమైన, ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లను గెలిచామంటే, మేం కచ్చితంగా ఒక ప్రత్యేకమైన జట్టు అయి ఉండాలి" అని అన్నారు. తమ జట్టులోని ప్రతి ఒక్కరూ బాగా ఆడారని ప్రశంసించారు. అయితే టోర్నమెంట్‌లో నిలకడగా లేని బ్యాటింగ్‌పై స్పందిస్తూ.. బ్యాటింగ్‌లో కొంత మెరుగుదల అవసరం ఉందని, దానిపై మేము కచ్చితంగా పని చేస్తామని లోపాలను అంగీకరించారు.బౌలింగ్‌లో తమ జట్టు ప్రదర్శన అద్భుతమని సల్మాన్ కొనియాడారు. ముఖ్యంగా స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిదిని అభినందిస్తూ.. "షాహీన్ ఒక అద్భుతమైన ఆటగాడు. జట్టుకు ఏది అవసరమో అతను అదే చేస్తాడు. అతడి ప్రదర్శన పట్ల చాలా సంతోషంగా ఉన్నాం" అని పేర్కొన్నారు. తక్కువ స్కోరు చేసినప్పటికీ, దానిని కాపాడుకోవడంపై స్పష్టత ఇచ్చారు. "మేము సుమారు 15 పరుగులు తక్కువగా చేశాం. కానీ, మేము కొత్త బంతితో బౌలింగ్ చేసిన తీరు చూస్తే, మేము ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతాం. ఇలా బౌలింగ్ చేస్తే, చాలా సందర్భాలలో మీరు తప్పకుండా మ్యాచ్‌లు



గెలుస్తారు" అని బౌలింగ్ యూనిట్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.జట్టు ఫీల్డింగ్‌లో వచ్చిన మెరుగుదలకు కారణాన్ని కూడా సల్మాన్ వెల్లడించారు. "మేము బాగా ఫీల్డింగ్ చేస్తున్నాం. కోచ్ షేన్ మాపై చాలా కష్టపడుతున్నారు. మేము అదనపు సెషన్లు తీసుకుంటున్నాం. కోచ్ మైక్ హెస్సన్ ఒక విషయం స్పష్టం చేశారు - మీరు ఫీల్డింగ్ చేయలేకపోతే, జట్టులో ఉండలేరు అని. ఈ మాటలు మాకు ప్రేరణగా నిలిచాయి." అని వివరించారు.ఆసియా కప్ 2025లో డూ ఆర్ డైమ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బంగ్లాదేశ్‌ను 11 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. దీంతో, ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనున్న ఫైనల్‌లో పాకిస్థాన్ జట్టు భారత్‌తో తలపడనుంది. ఆసియా కప్ చరిత్రలో భారత్, పాకిస్థాన్ జట్లు టైటిల్ పోరులో ముఖాముఖి తలపడటం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేసి నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా, బంగ్లాదేశ్ జట్టు 9 వికెట్ల నష్టానికి కేవలం 124 పరుగులు మాత్రమే చేయగలిగింది. అద్భుతమైన బౌలింగ్ చేసినప్పటికీ, బంగ్లాదేశ్‌కు ఓటమి తప్పలేదు.చివరగా, టైటిల్ పోరుపై సల్మాన్ ధీమా వ్యక్తం చేశారు. "మాకు ఎవరినైనా ఓడించగలిగేంత సామర్థ్యం ఉంది. ఆదివారం (ఫైనల్) తిరిగి వచ్చి, అదే చేసి చూపిస్తాం" అంటూ తమ దాయాది జట్టు భారత్‌కు సవాల్ విసిరారు.పాకిస్థాన్ జట్టు ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్‌లో జరిగే ఆసియా కప్ ఫైనల్‌లో భారత్‌తో తలపడనుంది

## ఆ ముగ్గురికి ఛాన్స్: శ్రీలంకతో ఆడే భారత తుది జట్టు ఇదే!!

ఆసియా కప్ 2025 సూపర్-4లో నేడు చివరి మ్యాచ్ భారత్, శ్రీలంక జట్ల మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలుపు ఓటములతో ఎలాంటి ఫలితం మారదు. ఈ నేపథ్యంలో టీమిండియాతో పాటు శ్రీలంక ప్లేయింగ్ ఎలెవన్ లో కూడా కీలక మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌కు ముందు రెండు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ అంచనాలను పరిశీలిద్దాం.ఆసియా కప్ 2025 టోర్నమెంట్ ఇప్పుడు తుది దశకు చేరుకుంది. టోర్నమెంట్‌లో టీమిండియా ఆధిపత్యం కొనసాగుతోంది. ఆడిన 5 మ్యాచ్‌లలో విజయం సాధించి ఇప్పటికే ఫైనల్‌లో చోటు దక్కించుకుంది. మరోవైపు, శ్రీలంక జట్టు గ్రూప్ దశలోని 3 మ్యాచ్‌లలో గెలిచినప్పటికీ, సూపర్-4లో 2 మ్యాచ్‌లు ఓడి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. నేడు (సెప్టెంబర్ 26) జరగనున్న ఈ మ్యాచ్‌లో భారత్‌కు కోల్పోయేది ఏమీ లేదు, కానీ శ్రీలంక మాత్రం ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలోనే రెండు జట్లలో కొన్ని పెద్ద మార్పులు కనిపించవచ్చు.ఈ ఆసియా కప్‌లో భారత స్పిన్ దళం 6 రన్స్/ఓవర్ కంటే తక్కువ సగటుతో పరుగులు ఇచ్చింది. ఈ దాడి శ్రీలంక మధ్య వరుసకు పెద్ద సవాల్‌గా మారనుంది. శ్రీలంక ఇప్పటికే చమిక కరుణరత్నే, మహీశ్ తీక్షణకు తమ గత మ్యాచ్‌లో అవకాశం ఇచ్చినా అది ఫలించలేదు. అందుకే శ్రీలంక ఈ ఇద్దరిని పక్కన పెట్టి అదనపు బ్యాటర్లతో పాటు పాత కాంబినేషన్‌కు తిరిగి వచ్చే అవకాశం ఉంది.శ్రీలంకతో జరిగే మ్యాచ్‌లో భారత ప్లేయింగ్ ఎలెవన్‌లో నేడు 3 మార్పులు ఉండవచ్చని భావిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ అభిమానిగా భావిస్తున్న హర్షిత్ రాణాకు మరోసారి అవకాశం ఇచ్చేందుకు గానూ, వరుణ్ చక్రవర్తిని పక్కన పెట్టే అవకాశం ఉంది. జస్ప్రీత్ బుమ్రాకు మరోసారి విశ్రాంతి ఇచ్చి,



అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. సిరీస్ మొత్తంలో బెంచ్‌కే పరిమితమైన రింకూ సింగ్‌కు అవకాశం కల్పించేందుకు శివమ్ దూబే స్థానంలో ప్రయత్నించవచ్చు. భారత్‌కు ఈ మ్యాచ్ గెలుపు-ఓటములతో సంబంధం లేదు కాబట్టి, ఫైనల్‌కు ముందు బెంచ్ బలాన్ని పరీక్షించుకోవడానికి ఇది మంచి అవకాశం.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే / రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా / వరుణ్ చక్రవర్తి.

# రాగి లేదా స్టీల్ బాటిల్.. ఎందులో నీళ్లు తాగితే ఆరోగ్యానికి మంచిది..?



ఉదయం నిద్ర లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు మనం అధికంగా తీసుకునేది నీళ్లు. గంటకోసారి ఎన్నో కొన్ని నీళ్లు తాగుతూనే ఉంటాం. నీళ్లు తాగడం వల్ల చాలా రకాల సమస్యలు నుంచి బయటపడవచ్చు. నీళ్లు అధికంగా తాగడం వల్ల మెదడు పనితీరు మెరుగవటమే కాక ఉత్సాహం పెరుగుతుంది. ఇక ప్రస్తుతం వర్షాకాలం నడుస్తోంది. వర్షాకాలంలో నీరు ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం ఉంది. మురికి నీరు తాగునీటి వనరులలోకి ప్రవేశించడం ద్వారా అనారోగ్యాల ముప్పు పెరుగుతుంది. అందుకే సురక్షితమైన, శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. అయితే మనం నీరు తాగే బాటిల్ కూడా ముఖ్యమేనని వైద్యులు చెబుతున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లలో తాగితే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వివరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ మధ్య కాలంలో రాగి, స్టీల్ బాటిళ్లను ఎక్కువగా వాడుతున్నారు. మరి ఈ రెండిట్లో ఏ బాటిల్ బెస్ట్? అని చూస్తే.. రాగి బాటిల్?లో సుమారు 6-8 గంటల పాటు నీటిని ఉంచడం వల్ల అందులోని పోషక గుణాలు వాటర్?లో కలిసిపోతాయని వైద్యులు అంటున్నారు. అలాగే రాగిలో అనేక యాంటీ మైక్రోబయల్ గుణాలు ఉంటాయని అవి శరీరానికి ఎంతో మంచిదని చెబుతున్నారు. ఇది బాడీలోని బ్యాక్టీరియాను చంపి రోగ నిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు. లెస్ స్టీల్ బాటిల్స్ కూడా?ఆరోగ్యానికి సురక్షితమని వైద్యులు వివరిస్తున్నారు. ప్లాస్టిక్ బాటిళ్ల కంటే స్టీల్ బాటిల్ ఉత్తమం అని చెబుతున్నారు. ఇంకా తుప్పు పట్టకుండా చాలా రోజుల పాటు మన్నికగా ఉంటుందని అంటున్నారు. అలాగే స్టీల్ బాటిల్స్ చల్లటి, వేడి నీటిని వాటి ఉష్ణోగ్రతలు తగ్గకుండా చాలా సమయం ఉంచుతుందంటున్నారు.

# ప్రతిరోజూ ఈ లడ్డూ గానీ తింటున్నారా- తయారీ విధానం ఈజీ



శరీరానికి ప్రోటీన్ చాలా అవసరం. ఇది ఎనర్జీని అందించడమే కాకుండా, కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. కొందరు ఖరీదైన ప్రోటీన్ పౌడర్లను వాడి కండరాలను బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తుంటారు. ఇంట్లోనే ప్రోటీన్ లడ్డూలను తయారుచేసుకుని తినడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. పైగా ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు కూడా. ఈ లడ్డూలలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి బరువును నియంత్రించడంలో సహాయపడతాయి, జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. రోజువారీ పనుల్లో బిజీగా ఉంటూ, సరైన సమయానికి ఆహారాన్ని తీసుకోకపోవడం వల్ల శరీరం త్వరగా అలసిపోతుంది. కావాల్సినంత ప్రోటీన్లు అందవు. దీని దుష్ప్రభావం ఇప్పటికిప్పుడు కనిపించకపోయినా..దీర్ఘకాలంలో దెబ్బతింటుంది. ఏ చిన్న పని చేసిన శరీరం త్వరగా అలసిపోవాల్సిన దశకు చేరుకుంటుంది. ఆ పరిస్థితి రాకుండా ముందుగానే నివారించుకోవడం మన చేతుల్లోనే ఉంది. ఇంట్లోనే లడ్డూల రూపంలో ప్రోటీన్లను తీసుకోవచ్చు. ఈ లడ్డూలు ప్రోటీన్, ఫైబర్, విటమిన్లతో నిండి ఉంటాయి. ఇది బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఈ లడ్డూలు తయారుచేయడానికి కావలసిన పదార్థాలు.. ఒక కప్పు వేయించిన వేరుశెనగలు అర కప్పు వేయించిన పప్పులు (శనగలు) అర కప్పు బాదం పావు కప్పు గుమ్మడి గింజల' పావు కప్పు గింజలు లేని ఖర్జూరాలు రెండు చెంచాల కరిగించిన బెల్లం ఒక చెంచా నెయ్యి పావు చెంచా యాలకుల పొడి. తయారీ విధానం.. ముందుగా వేరుశెనగ, శనగలు, బాదం, గుమ్మడి గింజలను వేయించుకోవాలి. అవి చల్లబడిన తర్వాత, మిక్సర్‌లో వేసి మెత్తగా పొడి చేయాలి. తర్వాత, ఖర్జూరాలను 10 నిమిషాల పాటు వేడి నీటిలో నానబెట్టి, మిక్సర్‌లో వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి ఒక గిన్నెలో పొడి చేసిన మిశ్రమం, ఖర్జూరం పేస్ట్, కరిగించిన బెల్లం, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమానికి కొద్దిగా నెయ్యి జోడించి చిన్న లడ్డూలను తయారు చేసుకోవాలి. ప్రతిరోజూ ఉదయం అల్పాహారం తర్వాత లేదా సాయంత్రం ఒక లడ్డూ తినాలి. దీనిని పాలతో కూడా తీసుకోవచ్చు. ఈ లడ్డూలు పిల్లలకు, పెద్దలకు కూడా ప్రయోజనకరమైనవి. బలహీనమైన శరీరాన్ని తిరిగి శక్తివంతం చేయడానికి ఇవి సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారు బెల్లం పరిమాణాన్ని తగ్గించుకోవచ్చు. వేరుశెనగకు బదులుగా బాదం అయినా ఉపయోగించవచ్చు.

# జస్ట్.. ఓ అల్లం ముక్కను వాడి చూడండి చాలు



ఈ వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచడానికి అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వర్షాకాలంలో తరచుగా వచ్చే ఇన్‌ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షించడానికి అల్లం చాలా సహాయపడుతుంది. వర్షాకాలంలో జీర్ణక్రియ మందగించి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అల్లం జీర్ణ ఎంజైమ్‌లను ఉత్తేజపరచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీంతో అజీర్తి, గ్యాస్, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో వచ్చే జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి వాటికి అల్లం ఒక అద్భుతమైన ఔషధం. దీనిలోని యాంటీమైక్రోబియల్ లక్షణాలు శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లను తగ్గించి, గొంతు మంటను తగ్గిస్తాయి. తేమతో కూడిన వాతావరణం కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ లక్షణాలను తీవ్రతరం చేయవచ్చు. అల్లంలోని యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించి, ముఖ్యంగా తేమ వాతావరణంలో సహజ ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది. వర్షాకాలంలో శారీరక శ్రమ తగ్గడం వల్ల రక్త ప్రసరణ మందగిస్తుంది. ఈ సమయంలో అల్లం శరీరాన్ని వెచ్చగా, శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.' వర్షాకాలంలో జీవక్రియ మందగించి, శరీరంలో విష పదార్థాలు పేరుకుపోతాయి. అల్లం సహజ డిటాక్సిఫైయర్‌గా పనిచేసి, హానికరమైన పదార్థాలను బయటకు పంపుతుంది. అలాగే కాలేయ పనితీరుకు కూడా మద్దతు ఇస్తుంది. ంటలవతీబితిబవఎవనిబి చల్లని వర్షాకాలంలో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి అల్లం చాలా మంచిది. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచి, ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పుల నుండి రక్షిస్తుంది. తేమతో కూడిన వర్షాకాల వాతావరణం బ్యాక్టీరియా వృద్ధికి అనుకూలం. అల్లంలోని శక్తివంతమైన యాంటీబాక్టీరియల్ లక్షణాలు ఆహారం, నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుండి శరీరాన్ని రక్షించడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# ఖర్జూరంతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు - వీరికి మాత్రం..!!



ఖర్జూరం. అందరూ ఎక్కువగా ఇష్టపడతారు. ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కొందరికి ఖర్జూరాలను నేరుగా తింటే సరిగ్గా జీర్ణం కావు. అలాంటి వారు ఖర్జూరాలను నానబెట్టి తింటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఖర్జూరాలను నేరుగా తినడం కంటే నానబెట్టి తింటే ఎక్కువ లాభం ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరాలను 3 లేదా 4 తీసుకుని రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. వాటిని మరుసటి రోజు ఉదయం పరగడుపునే తినాలి. ఇలా రోజూ తినడం వల్ల అనేక లాభాలు ఉంటాయి. ఖర్జూరాల్లో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సూక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక ఉదయం వీటిని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. రోజంతా శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. ఖర్జూరాలను తినడం వల్ల వాటిల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల మలబద్దకం తగ్గుతుంది. నానబెట్టిన ఖర్జూరాలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. ఖర్జూరాలలో ఐరన్ అధిక మొత్తంలో ఉంటుంది. కనుక వీటిని రోజూ తింటే శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. రక్తహీనత సమస్య ఉన్నవారికి నానబెట్టిన ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. ఖర్జూరాలలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. గుండె పనితీరు మెరుగు పడేలా చేస్తుంది. ఖర్జూరాలను తినడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అదే విధంగ ఖర్జూరా తీసుకోవటం వలన గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో అధిక మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఖర్జూరాల్లోని సహజసిద్ధమైన చక్కెరలు మెదడుకు కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఆలోచనా సామర్థ్యం పెరుగుతుంది. ఖర్జూరాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా చూస్తాయి. దీని వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఖర్జూరాల్లో ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. కనుక ఖర్జూరాలను రోజూ తింటే ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. నానబెట్టిన ఖర్జూరాలను తింటే లివర్, కిడ్నీలు శుభ్రంగా మారుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా నానబెట్టిన ఖర్జూరాలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# వీళ్లు జామ పండ్లు తింటే చాలా డేంజర్..!



జామ పండ్లను పేద వాడి యాపిల్ అని వైద్యులు చెబుతారు. దానికి కారణం.. యాపిల్ లో ఉండే పోషకాలలో చాలా వరకు జామ పండులో కూడా ఉంటాయి. మన ఇళ్లలో జామకాయలు అధికంగా లభ్యమవుతాయి. ఇక జామ పండ్లలో విటమిన్ సీ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్?, పొటాషియం స్థాయిలూ జామ పండ్లలో అధికంగా ఉంటాయి. అలాగే బరువు తగ్గాలనుకునే వారికి జామ పండు సూపర్ ఛాయిస్ అని నిపుణులు చెబుతున్నారు. షుగర్?వ్యాధితో బాధపడేవారు తరచూ జామ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండేలా చూసుకోవచ్చని డాక్టర్లు వివరిస్తున్నారు. అంతేకాక జామకాయలో ఉండే కాపర్, ఇతర మినరల్స్?థైరాయిడ్?జీవక్రియలు క్రమబద్ధం చేయడానికి హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే జామకాయలో ఉండే విటమిన్?ఏ కారణంగా కంటిచూపును మెరుగుపడుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉండడానికి జామ ఎంతో ఉపయోగపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జామకాయలో ఉండే పీచు పదార్థం షుగర్ పేషంట్స్ కు ఎంతో మేలు చేస్తుంది. మెదడు పనితీరుని మెరుపరుస్తుంది. రక్తపోటుతో బాధపడేవారు జామకాయ తినడం వల్ల దాన్ని అదుపులో ఉండేలా చూసుకోవచ్చు.. అని వైద్యులు వివరిస్తున్నారు. " అయితే జామకాయ నాలుగు రకాల వ్యక్తులకు సమస్యాత్మకంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు, ప్రకోప ప్రేగు సిండ్రోమ్ (ఎఖా) ఉన్న రోగులు ఈ పండును తీసుకోకూడదని వివరిస్తున్నారు.జామ పండు విత్తనాలు జీర్ణం కావడం కష్టం. ఇది కడుపు నొప్పి, తిమ్మిరి లేదా అజీర్ణానికి కారణమవుతుందని చెబుతున్నారు. అలాగే మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నవారు కూడా ఈ పండుకు దూరంగా ఉండాలట. అంతేకాక జలుబు, దీర్ఘకాలిక సైనస్ సమస్యలు ఉన్న వ్యక్తులు శీతాకాలంలో జామ పండును తినకూడదని వైద్యులు వివరిస్తున్నారు.

# రోజుకు 20 కప్పుల టీ తాగుతూ.. 8 నెలల్లో 38 కేజీలు తగ్గింది.. ఎలా సాధ్యం..?



మనుషులందరూ ఒకేలా ఉండరు. కొందరు సన్నగా ఉంటే, కొందరు లావుగా ఉంటారు. ఇది శరీర స్వభావాల మీద ఆధారపడి ఉంటుంది. సన్నగా ఉండేవారికి బరువు పెరగాలనే కోరిక ఉంటుంది. లావుగా ఉండేవారికి తగ్గాలనే ఆశ ఉంటుంది. అధిక బరువు శరీరాకృతినే కాదు, ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. ఇక నేటి యువత అనారోగ్యకరమైన ఆహారం, అధిక కొవ్వు, చక్కెరలు ఉన్న ప్రాసెస్ చేసిన ఆహారాలు తినడంతో పాటు.. తగినంత శారీరక శ్రమ లేకపోవడం వలన బరువు పెరుగుతున్నారు. అయితే ప్రస్తుతం ఓ వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. యూకేలోని లింకన్ షైర్ కు చెందిన సుసాన్ గార్నర్ వయసు 61 ఏళ్లు. ఆమెకు టీ తాగడం అంటే ఓ వ్యసనం. ప్రతిరోజూ 20 కప్పుల టీ తాగడం ఆమె దినచర్యలో భాగంగా ఉండేది. అలా వారానికి 140 కప్పుల టీ.. ప్రతి మూడు రోజులకు ఒక కిలోగ్రాము చక్కెర తినేది అన్నమాట. దీంతో ఆమె బరువు బరువు 95 కిలోలకు పెరిగింది. దీంతో ఆమె వైద్యుడిని సంప్రదించగా.. వైద్యులు ఆమెకు బరువు తగ్గడాన్ని ప్రోత్సహించే ఇంజెక్షన్ ద్వారా ఇవ్వబడే మౌంజారో అనే మందును సూచించారు. ఈ మౌంజారో మందు ప్రారంభ మోతాదు 2.5 ఎణ ఉంటుంది. ఆ తర్వాత 7 ఎణ కు పెరిగింది. దీంతో మొదటి వారంలోనే సుమారు 3 కిలోలు తగ్గింది. మౌంజారోతో పాటు ఔఉూ మార్గదర్శకాలను పాటించింది. అంటే.. రోజుకు 10 వేల అడుగులు నడవడం, కనీసం 2 లీటర్ల నీరు తాగడం, అలాగే రోజూ 5 సార్లు పండ్లు, కూరగాయలు తీసుకోవడం చేయాలి.




# కాంతార1 కోసం రిషబ్ భారీ ప్లాన్



: సినీ ఇండస్ట్రీలో ఎంతో మంది నటీనటులు పలు విషయాల్లో చాలా డెడికేషన్ తో ఉంటూంటారు. డైట్ దగ్గర నుంచి, వర్కవుట్ వరకు ప్రతీ విషయంలోనూ ఎంతో కేర్ తీసుకుంటారు. కొన్ని రకాల సినిమాలు చేసేటప్పుడు దాని కోసం తమ ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుంటారు. ఇప్పుడు కన్నడ నటుడు రిషబ్ శెట్టి కూడా అలానే చేశారు. అక్టోబర్ 2న కాంతార1 రిలీజ్ కన్నడ నుంచి రాబోతున్న భారీ సినిమాల్లో కాంతార: చాప్టర్1 కూడా ఒకటి. కన్నడ నటుడు, డైరెక్టర్ రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా కాంతార మూవీకి ప్రీక్వెల్ గా తెరకెక్కింది. రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమాను హోంబలే ఫిల్మ్స్ భారీ బడ్జెట్ తో నిర్మించగా, కాంతార చాప్టర్1 అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాంతార క్లైమాక్స్ కంటే మరింత పవర్‌ఫుల్‌గా.. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ ను వేగవంతం చేసింది. అందులో భాగంగానే రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేయగా, ఆడియన్స్ నుంచి ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటున్న రిషబ్ శెట్టి కాంతార చాప్టర్1 గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకున్నారు. అందులో భాగంగానే కాంతార క్లైమాక్స్ కంటే ఈ సినిమా క్లైమాక్స్ మరింత పవర్‌ఫుల్ గా ఉంటుందని ఆయన వెల్లడించారు. కాంతార1లోని ఓ స్పెషల్ సీన్ లైఫ్ లాంగ్ గుర్తుండిపోతుందని, భాషతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ ఆ సీన్ గురించి మాట్లాడతారని, డైరెక్టర్లు, నిర్మాతలు, టెక్నికల్ టీమ్ అంతా దాన్ని ఇన్స్పిరేషన్ గా తీసుకుంటారని ఊరిస్తున్నారు రిషబ్. ఆయన చెప్తున్న దాన్ని బట్టి చూస్తుంటే కాంతార చాప్టర్1లో రిషబ్ ఏదో గట్టిగానే ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. చెప్పులు వేసుకోలేదు.. మాంసాహారం ముట్టుకోలేదు ఈ మూవీలో దేవుడికి సంబంధించిన సీన్స్ ను చేసేటప్పుడు తాను కొన్ని కఠిన నియమాలను కూడా పాటించినట్టు రిషబ్ శెట్టి చెప్పుకొచ్చారు. ఆ టైమ్ లో చెప్పులు వేసుకోకుండా, ఎలాంటి మాంసాహారాన్ని ముట్టుకోకుండా ఉన్నానని, తనకు దేవునిపై నమ్మకమెక్కువని, అలా అని వేరే వారిని ఈ విషయంలో ఒత్తిడి చేయనని, ఎవరి ఇష్టం వారికుంటుందని, ఎవరి నమ్మకం వారిదని ఆయన అన్నారు.

# సంచలన ఫ్రాంచైజీలో నేషనల్ క్రష్!



నేషనల్ క్రష్ రష్మికా మందన్నా బాలీవుడ్ లో ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. స్టార్ హీరోలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నారాంటే? నార్త్ లో అమ్మడి డిమాండ్ ఎలా ఉందో అద్దం పడుతుంది. రష్మిక కూడా ఎక్కడా కంగారు పడకుండా ఆచితూచి వ్యవహరిస్తుంది. ఇవాళ్లి నిర్ణయాలే రేపటి భవిష్యత్ గా భావించి సరైన కథలు అయితేనే కమిట్ అవుతుంది. లేదంటే నిర్మొహమాటంగా నో చెబుతుంది. తాను పారితోషికం కోసం పనిచేసే నటిని కాదని నిర్మాతలకు తెలివిగా సంకేతాలు పంపిస్తుంది. తాను ఏ సినిమా కమిట్ అయినా అందులో తప్పని సరిగా స్టార్లు కూడా యాడ్ అయ్యేలా చూసుకుంటుంది. ప్రస్తుతం 'తామ్మా', 'కాక్ టెయిల్ 2 షూటింగ్ లతో బిజీగా ఉంది. ఈ నేపథ్యంలో తాజాగా సంచలన ఫ్రాంచైజీ 'దోస్తానా ' లో హీరోయిన్ గా అమ్మడికి అవకాశం వచ్చినట్లు తెలుస్తోంది. విక్రాంత్ మాస్సే కథానాయకుడిగా కరణ్ జోహార్ ప్రతిష్టాత్మకంగా దోస్తానా 2 ని తెరకెక్కిస్తున్నారు. బాలీవుడ్ లో ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ గా హైలైట్ అవుతుంది. తొలుత ఈ సినిమాలో కార్తీక్ ఆర్యన్ ని హీరోగా తీసుకుని అటుపై అతడిని తప్పించి విక్రాంత్ కు అవకాశం ఇచ్చారు. కార్తీక్ ని అనూహ్యంగా కరణ్ తప్పించడం అప్పట్లో పెద్ద సంచలనంగానే మారింది. ంతో మరోసారి నెపోటిజం అంశం చర్చకొచ్చింది. అలాంటి పరిస్థితుల్లో విక్రాంత్ ఈ ప్రాజెక్ట్ కు హీరోగా ఎంపికయ్యాడు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఇందులో హీరోయిన్ కోసం రకరకాల పేర్లు పరిశీలించారు కరణ్ అండ్ కో. కానీ ఎవ్వర్నీ ఇంత వరకూ ఫైనల్ చేయలేదు. తాజాగా రష్మిక మందన్నానను కరణ్ అప్రోచ్ అయి విషయం చెప్పినట్లు..అందుకు రష్మిక కూడా సానుకూలంగా స్పందించినట్లు ఆమె సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. తుది నిర్ణయం చెప్పడానికి మాత్రం కొంత గడువు కావాలని కోరిందిట. అందుకు కరణ్ కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. ట్రెండింగ్ లో ఉన్న నటీనటుల్ని టార్గెట్ చేయడం కరణ్ ప్రత్యేకత. అందుకోసం ఎలాంటి వ్యూహాలైనా వేసి తన దారికి తెచ్చుకోవడంలో కరణ్ స్పెషలిస్ట్. అయితే తెలుగు దర్శకుల విషయంలో ఆయన స్ట్రాటజీ వర్కౌట్ అవ్వ లేదు. ప్రస్తుతం రష్మిక కూడా సీరియస్ గా బాలీవుడ్ కెరీర్ పై దృష్టి పెట్టడంతో 'దొస్తానా 2' కి ఎలాంటి అడ్డకులు చెప్పే అవకాశం లేదు. 15 ఏళ్ల క్రితం రిలీజ్ అయిన 'దోస్తానా'కి సీక్వెల్ కాబట్టి క్రేజీ ప్రాజెక్ట్ ను వదులుకోదని అభిమానులు భావిస్తున్నారు.

# నందమూరి తమన్ కాస్త కొణిదెల తమన్!

సంగీత దర్శకుడు ూూ తమన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. డ్రమ్మర్ గా కెరీర్ స్టార్ట్ చేసిన ఆయన.. ఇప్పుడు తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. తనదైన టాలెంట్ తో దూసుకుపోతున్నారు. వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తూ సూపర్ హిట్స్ అందుకుంటున్నారు. 2009లో మళ్లీ మళ్లీ మూవీతో కెరీర్ ను స్టార్ట్ చేసిన తమన్.. ఇప్పటి వరకు తన కెరీర్‌లో తెలుగు, తమిళం, కన్నడ సహా వివిధ భాషల్లో 100 కి పైగా చిత్రాలకు వర్క్ చేశారు. అయితే టాలీవుడ్ లో మాత్రం తమన్ ఎనలేని గుర్తింపు సంపాదించుకున్నారు. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ సినిమాలకు వర్క్ చేసి ఓ రేంజ్ లో మెప్పించారు. ఉన్న సంగతి తెలిసిందే. నటసింహం డిక్టేటర్, అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ చిత్రాలకు తమన్ స్వరాలు అందించారు. ఆయా సినిమాల విజయంలో తమన్ మ్యూజిక్ ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకుంది. ముఖ్యంగా ఃఉఓ కు విదేశీ సౌండ్ సిస్టమ్ లు కూడా బ్లాస్ట్ అయ్యాయి. ఇప్పుడు అఖండ-2కు కూడా ఆయనే వర్క్ చేస్తున్నారు. దీంతో తమన్ ను నందమూరి తమన్ అని పిలుస్తుంటారు ఫ్యాన్స్. ఆయనకు నందమూరి తమన్ అనే ట్యాగ్ ను ఇచ్చేశారు. రీసెంట్ గా బాలయ్య కూడా అదే విషయాన్ని తెలిపారు. అంతే కాదు.. నందమూరి ఫ్యామిలీ ఈవెంట్స్ లో తమన్ కనిపిస్తున్నారు. అంతలా బాలకృష్ణ ఫ్యామిలీతో తమన్ కు మంచి అనుబంధం ఏర్పడిందనే చెప్పాలి. అయితే ఇప్పుడు తమన్.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సినిమాకు ఆయన మెయిన్ పిల్లర్ అనే చెప్పాలి. యాక్షన్ సీక్వెన్స్ కు తమన్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ గూస్ బంప్స్ తెప్పించిందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. కొన్ని సీన్స్ అయితే థియేటర్స్ లో కేరింతలు.. ఈలలే ఈలలు. దీంతో ఓజీ మూవీ ఫ్యాన్స్ కు బాగా నచ్చిందంటే ముఖ్య కారణం తమనే. అందుకే ఇప్పుడు.. కొణిదెల తమన్ ను పిలుచుకుంటున్నారు. తమ అభిమాన హీరో సినిమాకు అంతా క్వాలిటీ అండ్ బెస్ట్ అవుట్ పుట్ ఇచ్చినందుకు ఆ ట్యాగ్ ఇచ్చుకుంటున్నారు. దీని బట్టి చూస్తే.. ఫ్యాన్స్ ఎమోషన్స్ కు అంతే లేదని చెప్పాలి. తమ అభిమాన హీరోకు సరైన హిట్ ఇస్తే చాలు.. వాళ్లను ప్రశంసలతో ముంచెత్తుతుంటారు. నెత్తిన పెట్టుకొని తమ అభిమానాన్ని చూపుతుంటారని అర్థమవుతుంది. అసలే అనిరుధ్ డామినేషన్ పెరుగుతున్న సమయంలో తమన్ ఇచ్చిన ఃఉఓ అతనికి మరో ఐదేళ్ళ వరకు బూస్ట్ ఇస్తుందని చెప్పవచ్చు. ఇదివరకే పవన్ తో తమన్ వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో సినిమాలకు వర్క్ చేశారు. కానీ ఆ సినిమాలకంటే ూఉ కి ఇచ్చిన ట్రాక్ ది బెస్ట్ అనే మాట వినిపిస్తోంది. ఇక రానున్న రోజుల్లో తమన్ ఇంకా ఎలాంటి సౌండ్స్ ఇస్తాడో చూడాలి.




# హాయ్ నాన్న డైరెక్టర్.. వెయిటింగ్ తప్పదా..?

టాలీవుడ్ కి టాలెంటెడ్ డైరెక్టర్స్ ని పరిచయం చేస్తున్నాడు న్యాచురల్ స్టార్ నాని. అదేంటో వేరే వాళ్లకు నానిలా ఎందుకు సాధ్యపడట్లేదు అన్నది తెలియదు కానీ.. ఎవరైనా కొత్త దర్శకుడు కథ చెప్పగానే నాని తన ఇన్ పుట్స్ ఇచ్చి ఆ సినిమా తీసి సూపర్ హిట్ కొట్టేస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెలతో దసరానే కాదు శౌర్యువ్ తో హాయ్ నాన్న లాంటి ఎమోషనల్ సినిమాను కూడా నాని జడ్జ్ చేసిన విధానం ఇంప్రెస్ చేస్తుంది. తొలి సినిమా నానితో తీసి సక్సెస్ అందుకున్న డైరెక్టర్స్ నెక్స్ట్ సినిమా కూడా నానినే కావాలని అంటున్నారు. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా.. ఆల్రెడీ శ్రీకాంత్ ఓదెల దసరా తర్వాత మళ్లీ నానితోనే ది ప్యారడైజ్ చేస్తున్నాడు. నెక్స్ట్ ఆ లిస్ట్ లో హాయ్ నాన్న డైరెక్టర్ శౌర్యువ్ ఉన్నట్టు తెలుస్తుంది. హాయ్ నాన్న సినిమాతో నానికి ఒక సూపర్ ఎమోషనల్ రైడ్ లాంటి మూవీ ఇచ్చాడు శౌర్యువ్. నాని, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ సినిమా తర్వాత శౌర్యువ్ అసలైతే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తో సినిమా చేస్తాడన్న డిస్కషన్ నడిచింది కానీ అదేమి జరగలేదు. హాయ్ నాన్న డైరెక్టర్ తన సెకండ్ మూవీ కూడా నానితో చేయాలని ఫిక్స్ అయ్యాడు. నాని ది ప్యారడైజ్ సినిమా పూర్తి చేయాల్సి ఉంది. ఆ తర్వాత ఓజీ డైరెక్టర్ సుజిత్ తో నాని సినిమా లైన్ లో ఉంది. ఓజీ రిలీజ్ హంగామాలో ఉన్న సుజిత్. ఈ బజ్ పూర్తయ్యాక ఆ సినిమా మొదలు పెడతాడు. ఒకవేళ శౌర్యువ్ కథ నచ్చినా కూడా నాని కోసం ఎలా లేదన్నా ఏడాది దాకా వెయిట్ చేయక తప్పదు. శౌర్యువ్ ఇమేజ్ ని కాపాడుకుంటే.. మరి నాని కోసం రెండేళ్లు శౌర్యువ్ వెయిట్ చేస్తాడా లేదా మరొక హీరోకి వెళ్తాడా అన్నది చూడాలి. శౌర్యువ్ ఫస్ట్ సినిమాతోనే తన డైరెక్షన్ టాలెంట్ చూపించాడు



# అనగనగా ఒకరాజు టీజర్ బ్లాస్ట్..!

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జోడీగా మారి డైరెక్షన్ లో వస్తున్న సినిమా అనగనగా ఒక రాజు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ మూవీస్ బ్యానర్ లు కలిసి నిర్మిస్తున్న ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా సన్ర్కాంతి ప్రోమో రిలీజైంది. జ్యువెలరీ యాడ్ స్పూఫ్ తో అనగనగా ఒక రాజు లేటెస్ట్ టీజర్ చేశారు. ఒంటినిండా బంగారంతో మీనాక్షి జ్యువెలరీ యాడ్ కి చెప్పినట్టుగా డైలాగ్స్ చెబుతుంది. ఆమె అలా చెప్పడం ప్రారభించగానే కట్ కట్ అంటూ నవీన్ వచ్చి సినిమా సంక్రాంతి రిలీజ్ అని చెప్పమని అంటాడు. ! నవీన్ మీనాక్షి కాంబినేషన్.. మీనాక్షి మళ్లీ అనగనగా ఒకరాజు సంక్రాంతి రిలీజ్ అని చెప్పి మళ్లీ జ్యువెలరీ గురించి చెబుతుంది. ఐతే వెంటనే ఆ జ్యువెలరీ తనకు మార్చుకుని ఇప్పుడు చెప్పమని అంటాడు నవీన్. అప్పుడు అనగనగా ఒకరాజు సినిమా సంక్రాంతికి వస్తుంది. జనవరి 14న రిలీజ్ అని చెబుతారు. నవీన్ మళ్లీ జువెలరీ గురించి చెప్పబోతాడు. ఫైనల్ గా సినిమా సంక్రాంతికి వస్తుందనే విషయాన్ని ఇంత ఫన్నీగా చెప్పారు. నవీన్ మీనాక్షి కాంబినేషన్ అదిరిపోయేలా ఉంది. ఇక ఈ సంక్రాంతి పోర్మోలోనే కొన్ని షాట్స్ లో సినిమా ఏ రేంజ్ లో ఎంటర్టైన్ చేయబోతుంది అన్నది చూపించారు. నవీన్ పొలిశెట్టి నుంచి రాబోతున్న మరో సూపర్ ఎంటర్టైనర్ సినిమాగా అనగనగా ఒకరాజు వస్తుంది. ఈ సినిమాకు మిక్కీ జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. జాతిరత్నాలుతో సూపర్ హిట్ అందుకున్న నవీన్ పొలిశెట్టి నెక్స్ట్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో ఇంప్రెస్ చేశాడు. ఇక నెక్స్ట్ రాబోతున్న అనగనగా ఒకరాజు సినిమాతో మరోసారి తన కామెడీతో మెప్పించాలని చూస్తున్నాడు. సినిమా ప్రోమోలోనే నవ్వుల జల్లులు కురిపించేలా ఉంది. రాబోయే సంక్రాంతికి యూత్, ఫ్యామిలీస్, క్లాస్, మాస్ అనే తేడా లేకుండా అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఈ సినిమా వస్తుందని చెప్పొచ్చు. సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్, ప్రభాస్ రాజా సాబ్ వస్తున్నాయి. వాటితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒకరాజు రిలీజ్ ఫిక్స్ చేశారు. మరి ఈ ఫైట్ లో ఏ సినిమా ఏమేరకు ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తుందో చూడాలి సంక్రాంతికి ఎన్ని సినిమాలు వచ్చినా దేనికి దానికే స్పెషల్ క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా స్టార్ సినిమాలే కాదు ఫ్యామిలీ అంతా చూసే సినిమాలు కూడా ఆ సీజన్ లో సూపర్ హిట్ అవుతాయి. అనగనగా ఒకరాజు సినిమా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తే మాత్రం మంచి విజయం అందుకునే ఛాన్స్ ఉంటుంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**